Crime Mirror QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
21-12-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 39

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# భూభారతి బిల్లుకు శాసనసభ ఆమోదం

**వాడీవేడి చర్చ అనంతరం సభ తీర్మానం... ధరణిపై సిబిఐ విచారణకు బిజెపి డిమాండ్**



- ప్రతి సమస్యా భూమితో ముడిపడి ఉంది
- భూమికోసం ఎన్నో పోరాటాలు సాగాయి
- ప్రజల ఆత్మగౌరవం నిలబెట్టేది భూమి
- ధరణితో విదేశీ కంపెనీల చేతికి వివరాలు
- సభలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- బిఆర్ఎస్ సభ్యుల తీరుపై ఆగ్రహం

తెలంగాణ అసెంబ్లీలో భూభారతి బిల్లు - 2024 ఆమోదం పొందింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బిల్లును ప్రవేశపెట్టారు. భూ భారతి బిల్లు ప్రవేశ పెట్టే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. బిల్లు ఆమోదం పొందుతుండటంతో ఆనంద భాష్పాలు వస్తున్నాయన్నారు. సభలో భూ భారతి బిల్లు ప్రవేశ పెట్టిన మంత్రి..బిల్లును పాస్ చేయాల్సిందిగా స్పీకర్ ను కోరారు. సభ్యులు ఆమోదిస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ అసెంబ్లీలో భూభారతి బిల్లు - 2024 ఆమోదం పొందింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బిల్లును ప్రవేశపెట్టారు. భూ భారతి బిల్లు ప్రవేశ పెట్టే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. బిల్లు ఆమోదం పొందుతుండటంతో ఆనంద భాష్పాలు వస్తున్నాయన్నారు. సభలో భూ భారతి బిల్లు ప్రవేశ పెట్టిన మంత్రి..బిల్లును పాస్ చేయాల్సిందిగా స్పీకర్ ను కోరారు. సభ్యులు ఆమోదిస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. అనంతరం అసెంబ్లీని స్పీకర్ శనివారానికి వాయిదా వేశారు.

మిగతా 2,3లో

## ఈ-ఫార్ములా సంస్థతో కేటీఆర్ లోపాయికారీ ఒప్పందం

- రూ. 600 కోట్లు లూటీకే ఫార్ములా ఈ-రేస్
- విచారణలో ఉన్నందున వివరాలు వెల్లడించలేను
- సభలో సిఎం రేవంత్ రెడ్డి వివరణ



## హైకోర్టులో కెటిఆర్‌కు స్వల్ప ఊరట

- 30 వరకు అరెస్ట్ చేయవద్దని ఆదేశం
- క్వాష్ పిటిషన్‌పై వాదనలు విన్న కోర్టు
- తదుపరి విచారణ 27కు వాయిదా

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో తెలంగాణ ఏసీబీ తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని కేటీఆర్ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై విచారణ జరిగింది. ఇరు వైపులా వాదనలు విన్న ధర్మాసనం.. ఈనెల 30 వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని ఆదేశించింది.

- మిగతా 2వ పేజీలో

# తెలంగాణ శాసనసభలో తీవ్ర గందరగోళం

- ఈ కార్ రేసింగ్‌పై చర్చకు బిఆర్ఎస్ పట్టు
- భూభారతిపై చర్చను అడ్డుకునే యత్నం
- స్పీకర్‌పై పేపర్లు చించి విసిరిన సభ్యులు
- నిరసన తెలుపుతూ సభ నుంచి వాకౌట్



మిగతా 2లో



## బిఆర్ఎస్‌ది కచరా గవర్నమెంట్

- ధరణిని వారి కుటుంబం కోసం తెచ్చారు
- భూములపై ఆడిటింగ్ చేయాలన్న పట్టించుకోలే
- అసెంబ్లీలో బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ అక్బరుద్దీన్

మిగతా 2లో

## సెంటు భూమి కబ్జా చేసినా తాట తీస్తాం

- భూములు కబ్జా చేయకుండా కొత్త చట్టం తెచ్చాం
- భూ కబ్జాలు, మోసాలు, బెదిరింపులు చేస్తే కఠిన శిక్షలు
- రెవెన్యూ సదస్సులో సీఎం చంద్రబాబు హెచ్చరిక
- ధాన్యం సేకరణలో తేడాలు రావద్దని సూచన



**విజయవాడ, (క్రైమ్ మిర్రర్):** సెంటు భూమి కబ్జా చేసినా తాట తీస్తాం.. జాగ్రత్తగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. కృష్ణా జిల్లా ఈడ్పుగల్లులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో సీఎం మాట్లాడారు.

మిగతా 2లో



## పార్లమెంట్ నిరవధిక వాయిదా

గందరగోళం మధ్యే ఉభయసభలు వాయిదా

**న్యూఢిల్లీ , (క్రైమ్ మిర్రర్):** పార్లమెంట్ నిరవధికంగా వాయిదా పడింది. ఉభయసభలు వాయిదా పడ్డాయి. విపక్ష సభ్యుల ఆందోళనతో స్పీకర్ ఓం బిర్లా లోక్‌సభను నిరవధికంగా

మిగతా 2లో

## మందిర్-మసీద్ వివాదాలు సరికాదు

ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్



**పుణె,(క్రైమ్ మిర్రర్):** ఇటీవల కాలంలో మందిర్-మసీద్ వివాదాలు గణనీయంగా పెరగడం ఆందోళనకరమని రాష్ట్రీయ స్వయంసేవక్ అధినేత మోహన్ భాగవత్ ఆందోళన వ్యక్తం చేశారు. అయోధ్య రామమందిర నిర్మాణం తర్వాత ఇలాంటి వివాదాలను రాజేసి తాము కూడా హిందూ నాయకులం

## ఇంకా సీఎం సీఎం అంటున్నారు..

- డిప్యూటీ సీఎం అయ్యాను కదా!
- నన్ను పనిచేసుకోనివ్వండి
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పార్వతీపురం జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బాగుజోల అనే గిరిజన గ్రామంలో బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అభిమానులు ఓజీ ఓజీ... సీఎం సీఎం అంటూ నినాదాలు చేశారు. అయితే, ఆ అభిమానులపై పవన్ చిరు కోపం ప్రదర్శించారు. కొంచెం మందలిస్తున్న ధోరణిలో వ్యాఖ్యానించారు. ఇంతకీ ఆయన ఏమన్నారంటే... “నన్ను పని చేసుకోనివ్వండి.

మిగతా 2లో




# హైకోర్టులో కెటిఆర్‌కు స్వల్ప ఊరట



(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్‌పై ఏసీబీ నమోదు చేసిన కేసులో దర్యాప్తు కొనసాగించవచ్చని స్పష్టం చేసింది. పది రోజుల్లో కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను ధర్మాసనం ఈనెల 27కి వాయిదా వేసింది. అయితే ప్రాథమిక దర్యాప్తు ఇప్పటికే పూర్తయినందున మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వొద్దని రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. కేటీఆర్ తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సుందరం, ప్రభాకర్‌రావు, గండ్ర మోహన్‌రావు వాదనలు వినిపించారు. అవినీతి నిరోధక చట్టం కింద పెట్టిన సెక్షన్లు ఈ కేసుకు వర్తించవని, ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని కోరారు. 'అవినీతి నిరోధక చట్టం కింద పెట్టిన సెక్షన్లు ఈ కేసుకు వర్తించవు. ముఖ్యంగా 13(1)(జీ) సెక్షన్ ఈ కేసుకు వర్తించదు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని అనేందుకు ఆధారాలు లేవు. ప్రొసీజర్ పాటించలేదనడం సరైంది కాదు. 14 నెలల తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ప్రాథమిక విచారణ కూడా లేకుండా కేసు పెట్టారు. కేవలం రాజకీయ కక్షసాధింపు కోసమే కేటీఆర్‌పై కేసు పెట్టారు. ఈ కేసులో ఎన్నో తప్పులు కనిపిస్తున్నాయి. కార్ రేస్ నిర్వహణకు 2022 అక్టోబరు 25న ఒప్పందం జరిగింది. సీజన్ 10 నిర్వహణకు స్పాన్సర్ వెనక్కి తగ్గారు. రేస్ నిర్వహణలో ఇబ్బందుల నివారణకే ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఇబ్బందులు రాకూడదనే హెచ్ఎండీఏ చెల్లింపులు చేసిందని వాదించారు. సీజన్-9 వల్ల దాదాపు రూ.700 కోట్ల లాభం వచ్చింది. ఆర్థికశాఖ అనుమతి లేదని ఏసీబీ అధికారులు అంటున్నారు. కార్ రేసింగ్ ఒప్పందాన్ని కొత్త ప్రభుత్వం ఉల్లంఘించింది. కొత్త ప్రభుత్వం డబ్బు చెల్లించకపోవడంతో ఒప్పందం రద్దయింది. ఎఫ్ఐఆర్ నమోదులో ఆలస్యానికి కారణాలు చెప్పలేదు. సుప్రీం తీర్పుల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదులో ఆలస్యం తగదు. ఎఫ్ఐఆర్ నమోదుకు ముందు ప్రాథమిక విచారణ అవసరమని సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నాయి. సుప్రీంకోర్టు తీర్పులను ఏసీబీ అధికారులు పట్టించుకోలేదు. ప్రజాప్రతినిధిపై కేసుకు ముందు ప్రాథమిక విచారణ చేయాలి. 18న ఫిర్యాదు అందగానే.. 19న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కేటీఆర్ స్పెక్యులేషన్ చేసినట్టు ఎక్కడా పేర్కొనలేదు. అవినీతి ఎక్కడ జరిగిందో చెప్పలేదు. కానీ, అవినీతి నిరోధక చట్టం కింద కేసు పెట్టారు' అని కేటీఆర్ తరపు న్యాయవాది సుందరం వాదనలు వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. 'ఎఫ్ఐఆర్ నమోదు ప్రాథమిక అంశం మాత్రమే. అందులో పేర్కొన్న అంశాలే అంతిమం కాదు. దర్యాప్తులో తేలే విషయాల ఆధారంగా సెక్షన్లు చేరుస్తారు. రెండు నెలల క్రితమే కేసు నమోదుకు నిర్ణయించారు. కేసు నమోదు కోసం గవర్నర్ నిర్ణయానికి పంపారు. గవర్నర్ ఆమోదించాకే కేసు నమోదు చేశారు. ఫార్ములా సంస్థకు డబ్బు విదేశీ కరెన్సీలో చెల్లించారు. దీంతో హెచ్ఎండీఏపై అధిక భారం పడింది. విదేశీ కరెన్సీలో చెల్లింపు కోసం ఆర్‌బీఐ అనుమతి తీసుకోలేదు. ఆర్థికశాఖ అనుమతి కూడా లేదు' అని ఏజీ వివరించారు. గవర్నర్ అనుమతి కాపీని కోర్టు అడగడంతో ఏజీ అందజేశారు. చెల్లింపుల్లో కేటీఆర్ పాత్ర ఏంటని ఈ సందర్భంగా హైకోర్టు ప్రశ్నించింది. కేటీఆర్ పాత్ర ఏంటో దర్యాప్తులో తేలుతుందని ఏజీ తెలిపారు. ఎఫ్ఐఆర్ నమోదు అనేది దర్యాప్తు కోసమేనని వివరించారు. కేసు పూర్తి వివరాలు అభియోగపత్రంలో ఉంటాయని, రూ.56 కోట్లకు పైగా చెల్లింపుల్లో నిబంధన ఉల్లంఘన జరిగిందని ఏజీ కోర్టు దృష్టికి తెచ్చారు. ఫార్ములా ఈ-కార్ రేస్‌లో కేటీఆర్‌పై ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ కేసును కొట్టివేయాలని మాజీ మంత్రి పిటిషన్ వేశారు.

# భూభారతి బిల్లుకు శాసనసభ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

భూభారతిపై చర్చ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రతి సమస్య భూమితోనే ముడిపడి ఉందని అన్నారు. తెలంగాణలో ప్రజల ఆత్మగౌరవం నిలబెట్టేది భూమి. భూమిని కాపాడుకునే ప్రయత్నంలో దొడ్డి కొమరయ్య వంటి వారు ప్రాణాలు కోల్పోయారు. రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మల్లు స్వరాజ్యం లాంటి అనేక మంది భూ పోరాటాలు చేశారు. పేదల భూములు కాపాడేందుకు పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేశారు. భూమిలేని పేదలకు ఇందిరాగాంధీ ప్రభుత్వ భూమి ఇచ్చి ఆత్మగౌరవం నిలబెట్టింది. ఆక్రమణలు తొలగించి రైతుల హక్కులు కాపాడేందుకు గత ప్రభుత్వాలు ఎన్నో చట్టాలు తెచ్చాయని అన్నారు. భూభారతిపై వాడీవేడిగా చర్చ సాగింది. బిల్లుపై విపక్ష బిఆర్ఎస్ సభ్యులు చర్చించకుండా ఆందోళనకు దిగారు. బిల్లుపై చర్చించాలని, ఇది రైతులకు సంబంధించినదని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పదేపదే సూచించారు. భూముల అన్యాక్రాంతం, లక్షల కోట్ల అవినీతి జరిందని డిప్యూటి సిఎం భట్టి, మంత్రి పొంగులేటి ప్రకటించినా ఎందుకు సిబిఐ విచారణకు ఆదేశించలేదని బిజెపి నేతమహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. ఈ క్రమంలో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అసెంబ్లీలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు సహనం కోల్పోయి స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల దారుణంగా వ్యవహరించారని అన్నారు. అమర్యాదగా ప్రవర్తించి సభాపతిపైనే పేపర్లు విసిరారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శాసనసభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ప్రతిపక్షం వ్యవహార శైలి, ధరణి పోర్టల్, కేసీఆర్, ఫార్ములా-ఈ కార్ రేసుపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన విషయాలు బయటపెట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తనపై దారుణంగా ప్రవర్తించినా స్పీకర్ గడ్డం ప్రసాద్ మాత్రం సహనాన్ని ప్రదర్శించారని ఆయన అన్నారు. ప్రతిపక్షం అహంభావంతో వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి' మాత్రం రైతులను తమ భూములకు దూరం చేసింది. 2010లో ఒడిశా కూడా ఇదే ధరణి విధానాన్ని తీసుకొస్తే.. ఒడిశా ప్రభుత్వం తప్పు చేసిందని ఎన్ఐసీ, కాగ్ సూచించాయి. అనుభవం లేని ఐ అండ్ ఎల్ఎఫ్ఎస్ సంస్థకు అప్పగించొద్దని హెచ్చరించింది. తెలంగాణ ప్రభుత్వం మాత్రం యువరాజుకు అత్యంత సన్నిహితుడైన గాదె శ్రీధర్‌రాజు కంపెనీకి ధరణి పోర్టల్ నిర్వహణను అప్పగించారు. క్రిమినల్ కేసుల్లో ఇరుక్కున్న సంస్థలను ఐఎల్ అండ్ ఎల్ఎఫ్ఎస్ సంస్థ టేకోవర్ చేసుకుంది. అవకతవకలకు పాల్పడిన సంస్థకు ధరణి పోర్టల్ బాధ్యతను అప్పగించారు. ధరణి టెండర్ దక్కగానే ఈ సంస్థ పేరు, యాజమాన్యం మారింది. ఫాల్కన్ హెచ్‌బీ అనే ఫిలిప్పీన్ కంపెనీ, తర్వాత సింగపూర్ కంపెనీ ఇందులోకి వచ్చాయి. 50 లక్షల మంది రైతులు, వారి భూముల వివరాలను ఈ సంస్థ చేతిలో పెట్టారు. ట్యాక్స్ హెవెన్ దేశాల కంపెనీల చేతిలో మన ధరణి పోర్టల్ పెట్టారు. ఫిలిప్పీన్స్, సింగపూర్, కెమెన్ హైలాండ్స్, వర్జీన్ ఐలాండ్ మీదుగా ధరణి పోర్టల్ తిరిగింది. పోర్టల్ నిర్వహణ ఏ కంపెనీ చేతిలోకి వెళ్లినా.. సీఈవోగా గాదె శ్రీధర్‌రాజే ఉన్నారు' అని సీఎం వివరించారు. సీఎం ప్రసంగం తర్వాత భూ భారతి బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. విపక్ష పార్టీ అహంభావంతో అహంకారంతో వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సభా మర్యాదలను ఉల్లంఘించి సభాపతిపైనే దాడి చేస్తామన్న ధోరణిలో చర్చను అడ్డుకోవాలని ప్రయత్నించిందన్నారు. 'రెచ్చగొట్టడం ద్వారా భూ భారతి బిల్లుపై చర్చను పక్కదోవ పట్టించాలని ప్రయత్నించినా.. చాలా ఓర్పుతో సభాపతి వ్యవహరించారు. ఏ మాత్రం సహనం కోల్పోకుండా.. వాళ్లంతట వాళ్లే సహనం చచ్చిపోయి సహకరించాల్సిన పరిస్థితి కల్పించి సభను ముందుకు నడిపించారు. తెలంగాణ రైతాంగానికి ఉపయోగపడే కీలకమైన, ముఖ్యమైన బిల్లుపై చర్చ జరిగే విధంగా కృషి చేసిన సభాపతిని అభినందిస్తున్నా' అని సీఎం తెలిపారు. అద్భుతమంటూ ధరణి పోర్టల్ తీసుకొచ్చారని, ధరణి గురించి గత ప్రభుత్వం ఎన్నో గొప్పలు చెప్పిందని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరణి పోర్టల్ ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారని, కానీ వాస్తవాలు మరోలా ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఆ పోర్టల్‌ను కేసీఆర్ కనిపెట్టలేదని, 2010లోనే ఒడిశా ప్రభుత్వం ఈ-ధరణిని తీసుకొచ్చిందని సీఎం వెల్లడించారు. ఒడిశా తెచ్చిన ధరణిలో లోపాలు ఉన్నాయని కాగ్ చెప్పిందని, కాగ్ తప్పుబట్టిన ధరణిని తెలంగాణలో ఎందుకు పెట్టారని అసెంబ్లీ వేదికగా కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్ తనకంటే గొప్పోళ్లు లేరని అనుకుంటారని, అందుకే ఆయన అలా ప్రవర్తిస్తారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'కేటీఆర్‌కు అత్యంత సన్నిహితులకే ధరణి టెండర్లు కేటాయించారు. సత్యం రామలింగరాజు సంస్థలతో ఉన్న బంధంతోనే ధరణి పోర్టల్ తీసుకొచ్చారు. ధరణి నిర్వహణలో మన రాష్ట్ర పౌరులు ఎవరూ లేరు. కనీసం పక్క రాష్ట్రాలకు చెందిన వారూ లేరు. టీఎస్‌టీఎస్ ఆధ్వర్యంలోనే ధరణి టెండర్లు వేశారు. ఐటీ శాఖ పరిధిలోనే టీఎస్‌టీఎస్ ఉంటుంది. ఆర్థిక నేరాలు చేసిన కంపెనీల ద్వారా డేటాను దేశం దాటించారు. ప్రజలను మోసం చేసి సమాచారాన్ని క్రిమినల్స్‌కు అందించారు. ఈ నేరాలకు ఏం శిక్ష విధించాలో తెలియాలంటే చట్టాలన్నీ చదవాలి.

# మందిర్-మసీద్ వివాదాలు సరికాదు

(మొదటి పేజీ తరువాయి)

కావచ్చని కొందరు వ్యక్తులు భావిస్తున్నారన్నారు. ఇది తమకు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని వెల్లడించారు. పుణెలో 'ఇండియా-ది విశ్వగురు' అనే అంశంపై సహజీవన్ వ్యాఖ్యానాల కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. కలుపుగోలు సమాజాన్ని ఆయన సమర్థించారు. మన దేశం సామరస్యంగా ఉంటుందని ప్రపంచానికి చాటాల్సిన అవసరం ఉందని భాగవత్ పేర్కొన్నారు. తాము హిందువులం కాబట్టే రామకృష్ణ మిషన్‌లో కూడా క్రిస్మస్ వేడుకలు చేసుకొంటామని పేర్కొన్నారు. మనం చాలాకాలంగా సామరస్యంగా ఉంటున్నామని.. దీనిని మనం ప్రపంచానికి అందించాలనుకొంటే.. ఓ ఉదాహరణగా నిలవాలన్నారు. 'ప్రతిరోజూ కొత్త వివాదం తీసుకొస్తున్నారు. వీటిని ఎలా అంగీకరించ మంటారు. ఇది కొనసాగకూడదు. కలిసిమెలిసి ఎలా ఉంటామో భారత్ చూపించాలి. ప్రస్తుతం దేశం రాజ్యాంగం ప్రకారం నడుస్తోంది. దీనిలో ప్రభుత్వాన్ని నడిపే ప్రజాప్రతినిధులను వారే ఎన్నుకొంటారు. ఎవరో ఒకరి ఆధిపత్యం చేసే రోజులు ఎప్పుడో పోయాయి. ప్రతిఒక్కరూ తమను తాము భారతీయులుగా చెప్పుకొంటున్నప్పుడు ఆధిపత్యం భాష ఎందుకు..? ఎవరు మైనార్టీ..? ఎవరు మెజార్టీ..? ప్రతిఒక్కరూ సమానమే. ఎవరి ఇష్టమైన భగవత్ ఆరాధనను వారు పాటించడమే ఈ దేశ ఆచారం. కాకపోతే నిబంధనలు, చట్టాలకు లోబడి సామరస్యంగా జీవించడం అవసరం' అని భాగవత్ ప్రసంగంలో పేర్కొన్నారు.

# సెంటు భూమి కబ్జా చేసినా తాట తీస్తాం

ఇతరుల భూములు కబ్జా చేయకుండా కొత్త చట్టం తెచ్చామని, భూ కబ్జాలు, మోసాలు, బెదిరింపులు చేస్తే కఠిన శిక్షలు ఉంటాయని స్పష్టం చేశారు. 'మీ తాత, తండ్రుల కష్టార్జితం మీకే దక్కాలి. కబ్జా చేయాలనుకున్న భూమి కనిపిస్తే చాలు.. జైలు గుర్తుకు రావాలి. తప్పుడు సర్వేలు జరిగాయని లక్షల మంది ఫిర్యాదు చేశారు. సర్వే వల్ల సెంటు, రెండు సెంట్ల భూమి పోయిందని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. భూమి గురించి వచ్చే ప్రతి ఫిర్యాదునూ పరిష్కరిస్తాం. భూమి కొలతల్లో తేడాలు, సర్వే నెంబర్లలో తేడాలు పరిష్కరిస్తాం. వారసుల పేర్లు సరిగా ఉండేలా చూస్తాం. అన్నీ సరిచేసి మీకు పట్టాదారు పాస్‌బుక్ ఇస్తాం. పట్టాదారు పాస్‌బుక్‌లో క్యూఆర్ కోడ్ ఇస్తాం. అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నాం. ఇప్పటి వరకు 95,200 పిటిషన్లు వచ్చాయి. జనవరి 9 వరకు రెవెన్యూ సదస్సులు జరుగుతాయి. సదస్సుల్లో ఇప్పటి వరకు 3లక్షల మంది పాల్గొన్నారు' అని సీఎం తెలిపారు. ఇదిలావుంటే ధాన్యం సేకరణలో ఎక్కడా తప్పు జరగడానికి వీల్లేదని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గంలో ఆయన పర్యటించారు. గంగూరు, ఈడుపుగల్లు గ్రామాలకు వెళ్లారు. గంగూరు రైతు సేవా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. తేమశాతం నిర్ధరణ చేసే మిషన్ పనితనంపై ఆరా తీశారు. సిబ్బంది, రైతులు, అధికారులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఐవీఆర్ఎస్ ద్వారా రైతుల నుంచి తానే అభిప్రాయాలు సేకరిస్తానని చెప్పారు. అధికారుల నుంచి తనకు కావాల్సింది డాక్యుమెంటేషన్ కాదని పేర్కొన్నారు. రైతులకు సేవ చేసే విషయంలో ఇంప్రూవ్‌మెంట్ కనిపించాలని చెప్పారు. ఎక్కడ తప్పు జరిగినా కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. తేమ శాతం, ఇతరత్రా అంశాల్లో కచ్చితత్వం ఉండాలని ఆదేశించారు. రైతులకు ఐవీఆర్ఎస్‌పై స్వయంగా అవగాహన కల్పించారు.. దాని ద్వారా ఫీడ్‌బ్యాక్ పంపాలని సూచించారు. తేమశాతంలో సేవాకేంద్రం వద్ద ఎంత రీడింగ్ వస్తే మిల్లు వద్ద కూడా అంతే రీడింగ్ రావాలని.. కానీ దానిలో మార్పు ఉంటే చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా జిల్లా గంగూరులో రైతు సేవాకేంద్రాన్ని సీఎం చంద్రబాబు, మంత్రులు నాదెండ్ల మనోహర్, కొల్లు రవీంద్ర శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సేవ కేంద్రంలో ఓ రైతుతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. రైతు నుంచి ధాన్యం ఎలా సేకరిస్తారో సీఎంకు సేవాకేంద్రం సిబ్బంది చూపించారు. ధాన్యం తాను ఎలా అమ్ముతున్నది సీఎం చంద్రబాబుకు రైతు ఆకునూరి సాంబశివరావు వివరించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది పంట చాలా బాగా పండిందని రైతు వెల్లడించారు. మిషన్ కోత వల్ల రూ. 5, 6 వేలు ఎకరానికి ఈ ఏడాది కలిసి వచ్చిందని రైతు తెలిపారు. దీనికి దిగుబడి పెరగడం కూడా కారణమని రైతు సాంబశివరావు తెలిపారు. గడ్డిని బయోఫ్యూయల్ ఎ÷-లాంట్ వాళ్లు తీసుకుంటే మరో రూ.5వేలు వరకూ వస్తుందని రైతు తెలిపారు. గతంలో మనుషులు కోస్తే ఎకరానికి రూ. 6వేలు కోతకు, మరో రూ. 6వేలు కుప్ప వేయడానికి అయ్యేదని రైతు తెలిపారు. తొలకానికి మరో రూ. 3 వేలు ఖర్చు అయ్యేదని అన్నారు. ఈ లెక్కన అన్ని కలుపుకుని మనుషుల ద్వారా వ్యవసాయం చేస్తే రూ. 25వేలు దాకా ఖర్చు వచ్చేదని చెప్పారు. ధాన్యం డబ్బుల్లో కోత లేదు.. డబ్బులు కరెక్టుగానే వస్తున్నాయని చెప్పారు. ఇప్పుడు ఉన్న వ్యవస్థ బాగానే పనిచేస్తోందని అన్నారు. కోత మిషన్లు బయటనుంచి వస్తున్నాయని వివరించారు. ప్రోక్యూర్మెంట్‌కు షెడ్యూలింగ్ మొత్తం ఒకటిగా లేదా... వేర్వేరుగా పంట కోత కోస్తే పార్ట్ షెడ్యూలింగ్ ఇస్తామని సీఎం చంద్రబాబుకు సేవాకేంద్రం సిబ్బంది వివరించారు. రైతుకు దిగుబడి ఎంత వస్తుందో కూడా నమోదు కావాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఎవరి దగ్గరైనా బాగా పంట పండితే సాగు పద్ధతులు ఏంటో తెలుసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. వరి పంట వేసే రకం తినగలిగేది అయి ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు.

# బిఆర్ఎస్‌ది కచరా గవర్నమెంట్

హైదరాబాద్,డిసెంబర్20(ఆర్ఎన్ఎ): ధరణి ఓ కుటుంబం కోసం తెచ్చిందని, దాంతో ప్రజలు ఎలాంటి లబ్ది పొందలేదని ఎంఐఎం సభ్యుడు అక్బరుద్దీన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఫార్ములా ఈ-రేసు అంశంపై చర్చకు భారాస సభ్యులు పట్టుబట్టడంతో పాటు స్పీకర్ పోడియం వైపు దూసుకెళ్లేందుకు యత్నించడంతో సభలో కాసేపు గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. భారాస సభ్యుల తీరును ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ తప్పుబట్టారు. ఈ రోజు సభలో జరిగింది పదేళ్ల భారాస పాలనను తెలియజేస్తోందని వ్యాఖ్యానించారు. సభ్యులు ప్రజల సమస్యలు ప్రస్తావించేందుకు సభకు వస్తారని.. ఇలా ఆందోళన చేసేందుకు కాదన్నారు. పదేళ్ల భారాస పాలన.. కచరా గవర్నెన్స్ అని ఘాటు వ్యాఖ్యలు చేశారు.'ఇవాళ సభలో జరిగింది భారాస సంస్కృతికి నిదర్శనం. భారాస సభ్యులకు కేసీఆర్ బోధించింది ఇదేనా? ధరణి.. ఒక కుటుంబం కోసం.. ఒక పార్టీ కోసమే తెచ్చారు. భూముల ఆడిటింగ్ జరగాలని పదేళ్లుగా డిమాండ్ చేస్తున్నా. నా డిమాండ్‌ను భారాస ఏనాడూ పట్టించుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా భూముల ఆడిటింగ్ చేయాలి' అని అక్బరుద్దీన్ కోరారు. సభలో చర్చ కొనసాగుతుండగానే భారాస సభ్యులు వాకౌట్ చేశారు. సభలో భారాస సభ్యుల తీరు ఏమాత్రం బాగోలేదని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. భారాస నేతలు పదేళ్ల పాటు తెలంగాణ ప్రజల గొంతు నొక్కేశారని మండిపడ్డారు. 'మా గొంతు నొక్కే అధికారం మీకు ఎవరిచ్చారు? తప్పుడు కేసు పెట్టారని కేటీఆర్ భావిస్తే నిరాహార దీక్ష చేయవచ్చు కదా?అలా చేస్తే కనీసం సానుభూతి అయినా వస్తుంది' అని కూనంనేని అన్నారు.

# తెలంగాణ శాసనసభలో తీవ్ర గందరగోళం

హైదరాబాద్,డిసెంబర్20(ఆర్ఎన్ఎ): తెలంగాణ శాసనసభలో తీవ్ర గందరగోళం నెలకొంది. ఫార్ములా ఈ-రేసుపై ఏసీబీ కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ భారాస ఎమ్మెల్యేలు చర్చకు పట్టుబట్టారు. ఈ క్రమంలో అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం, తదితర పరిణామాలతో సభలో గందరగోళం ఏర్పడింది. దీంతో స్పీకర్ ప్రసాద్‌కుమార్ సభను 15 నిమిషాల పాటు వాయిదా వేశారు. ఫార్ములా ఈ-రేసుపై ఏసీబీ కేసు నమోదు చేయడం.. దీనిలో ఏ-1గా భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేరును చేర్చడంపై ఆ పార్టీ ఎమ్మెల్యేలు శాసనసభలో నిరసన వ్యక్తం చేశారు. ఫార్ములా ఈ-రేసు అంశంపై చర్చకు పట్టుబట్టారు. దీంతో స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ భూ భారతి బిల్లుపై ప్రభుత్వం చర్చకు సిద్ధమైన నేపథ్యంలో తర్వాత నిర్ణయం తీసుకుందామని భారాస సభ్యులను ఉద్దేశించి చెప్పారు. ఫార్ములా ఈ-రేసు అంశం ఒక వ్యక్తికి సంబంధించినదని.. భూ భారతి బిల్లు రాష్ట్ర ప్రజలకు చెందినదని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో స్పీకర్ పోడియం వైపు దూసుకెళ్లేందుకు భారాస సభ్యులు యత్నించారు. వారిని మార్షల్స్ అడ్డుకున్నారు. దీంతో పలువురు భారాస ఎమ్మెల్యేలు పేపర్లు చించి సభాపతి వైపు విసిరారు. అదే సమయంలో కొందరు కాంగ్రెస్ సభ్యులు పేపర్లు చించి భారాస వైపు విసరడంతో సభలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. అంతకుముందు భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అసెంబ్లీ జరుగుతున్న సమయంలో ఒక ఎమ్మెల్యేపై అక్రమ కేసు పెట్టారు. కేటీఆర్‌ను అప్రతిష్ఠ పాల్జేసి భారాసను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు. ఈ అంశంపై రకరకాల లీకులు ఇస్తున్నారు. మేం ఎలాంటి తప్పు చేయలేదు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు ఫార్ములా ఈ-రేసుపై నిర్ణయం తీసుకున్నాం. మేం తప్పు చేశామంటున్నారు.. దీనిపై సభలో చర్చించి ఆ తప్పేంటో చెప్పాలి. పెట్టింది అక్రమ కేసు కాకుంటే వెంటనే సభలో చర్చించాలి. మేం తప్పు చేయలేదని కేటీఆర్ చెప్పారు.

# పార్లమెంట్ నిరవధిక వాయిదా

వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. సభను వాయిదా వేసే సమయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూడా ఉన్నారు. జమిలి ఎన్నికల ముసాయిదాను జేపీసీకి పంపాలన్న తీర్మానాన్ని ప్రవేశ పెట్టాలని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌ను స్పీకర్ ఓం బిర్లా కోరారు. ఆ బిల్లును ప్రవేశ పెట్టిన తర్వాత జాయింట్ పార్లమెంటరీ కమిటీకి వన్ నేషన్- వన్ ఎలక్షన్ బిల్లును పంపిన తర్వాత సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. ఇక, మరో వైపు విపక్ష ఎంపీల ఆందోళనతో రాజ్యసభను సైతం ఛైర్మన్ జగదీప్ దన్‌ఖడ్ వాయిదా వేశారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో (చితినిబిస ఊబబతినీని) ఉభయ సభల్లోనూ విలువైన సమయం వృథా అయ్యింది. లోక్‌సభ భారీ అంతరాయాలను ఎదుర్కొంది. మూడవ సెషన్‌లో 65 గంటలు, మొత్తం మూడు సెషన్‌లలో కలిపి 70 గంటలకు పైగా సమయాన్ని కోల్పోయింది. నవంబర్ 25న ప్రారంభమైన పార్లమెంటు శీతాకాల సమావేశాలు మూడు విడతలుగా కొనసాగాయి. డిసెంబర్ 19న లోక్‌సభలో గొడవ, ప్రతిపక్ష ఎంపీల నిరసనల నేపథ్యంలో పార్లమెంటు సమావేశాలు ఆకస్మికంగా ముగిశాయి. శుక్రవారం ఉభయ సభలూ నిరవధికంగా వాయిదాపడ్డాయి.మరో వైపు ఈరోజు ఉదయం పార్లమెంట్ ఆవరణలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం దగ్గర.. ఇండియా కూటమి ఎంపీలు నిరసనకు దిగారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా అంబేడ్కర్ పై చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టారు. అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేడ్కర్ ను అవమానించిన కేంద్రమంత్రి రాజీనామా చేయాలని విజయ్ చౌక్ వద్ద విపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. దీంతో ఇండియా కూటమి సభ్యుల తీరుపై స్పీకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సభా మర్యాదలను సభ్యులు కాపాడాలన్నారు.. సభలో ధర్నాలు, ప్రదర్శనలు చేయడం సరికాదని స్పీకర్ ఓం బిర్లా సూచించారు. కాగా, అధికారిక సమాచారం ప్రకారం లోక్‌సభ మొదటి సెషన్‌లో 5

# భూభారతిపై చర్చించకుండా అడ్డు

## బీఆర్ఎస్ సభ్యుల తీరు దారుణం

## ప్రజలు బుద్ధి చెప్పినా మారని వైఖరి

## మండిపడ్డ మంత్రి పొంగులేటి



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** గతంలో చేసిన తప్పులను సరిదిద్దుకోకుండా భారాస సభ్యులు వక్రబుద్ధితో వ్యవహరిస్తున్నారని తెలంగాణ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. శాసనసభలో భూ భారతి బిల్లుపై చర్చ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ఫార్ములా ఈ-రేసు అంశంపై చర్చకు భారాస సభ్యులు పట్టుబట్టడంతో పాటు స్పీకర్ పోడియం వైపు దూసుకెళ్లేందుకు యత్నించారు. ఈ క్రమంలో వారి ఆందోళనల మధ్యే భూ భారతి బిల్లుపై పొంగులేటి తన ప్రసంగాన్ని కొనసాగించారు.'భారాస సభ్యులు భూ భారతి బిల్లును ఆమోదించకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. వారి తీరు సభ్యసమాజం సిగ్గుపడేలా ఉంది. సభలో గూండాగిరి, దౌర్జన్యం, రౌడీయిజం లేకుండా స్పీకర్ చర్యలు చేపట్టాలి. భారాస హయాంలో తీసుకొచ్చిన 'ధరణి' పోర్టల్ తప్పులతడకగా ఉందని కేసీఆర్‌కు తెలుసు. ఆయన 80వేల పుస్తకాలు చదివారు. పుస్తకాలను క్షుణ్ణంగా పరిశీలించి ధరణి పోర్టల్ రూపొందించారని అనుకునేవాళ్లం. ఆ చట్టానికి మూడేళ్లకే వందేళ్లు నిండాయి. ఇందిరమ్మ రాజ్యంలో 1971లో చేసిన చట్టం.. 49 ఏళ్లుగా ప్రజల్లో ఉంది. భూ భారతి బిల్లుకు సంబంధించి భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అనేక సూచనలు ఇచ్చారు. ఈ బిల్లు సభలో ప్రవేశపెట్టినప్పుడు ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా సూచనలు చేస్తారని ఆశించాం. అవి చట్టంలో పొందుపరచాలని భావించాం. కేసీఆర్ రాలేదు.. సభలో ఉన్నవాళ్లు ఈరకంగా గొడవ చేస్తున్నారు. భారాస చిల్లర వేషాలను ప్రజలు హర్షించరు' అని పొంగులేటి వ్యాఖ్యానించారు. అంతకుముందు హరీశ్‌రావు తీరుపై స్పీకర్ ప్రసాద్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భారాస సభ్యుల ఆందోళన సందర్భంగా స్పీకర్ మాట్లాడారు. 'హరీశ్‌రావు తీరు రాష్ట్ర ప్రజలకు తీరని అన్యాయం చేసేలా ఉంది. సభను తప్పుదోవ పట్టించడం సరికాదు. భూ భారతి ముఖ్యమైన బిల్లు. ప్రజలకు సంబంధించిన బిల్లులపై చర్చల సమయంలో ఇలా ప్రవర్తించడం సరికాదు. ఈ బిల్లు ఇష్టం లేదా? రైతులకు సాయం చేయడం ఇష్టం లేదా?'అని స్పీకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



## ఈ-ఫార్ములా సంస్థతో కేటీఆర్ లోపాయికారీ ఒప్పందం

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఈ-ఫార్ములా సంస్థతో జరిగిన కేటీఆర్ లోపాయికారీ ఒప్పందం అంతా ప్రజల ముందు పెడతానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీలో కేటీఆర్ ఈ-ఫార్ములా కేసుపై సీఎం మాట్లాడుతూ.. బీఆర్ఎస్ బీఏసీ మీటింగ్‌లో 9 అంశాలు ఇచ్చారు.. దీంట్లో ఈ ఫార్ములా గురించి ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. ఈ ఫార్ములా ప్రతినిధి తనను కలిశారని.. ఎవరు వచ్చినా అందరినీ కలుస్తానని చెప్పారు. ఈ ఫార్ములా ప్రతినిధిని తన ఇంట్లో కలిశానని అన్నారు. తనకేం సంబంధం అని అడిగానన్నారు. కేటీఆర్‌తో అంత సెటిల్ చేసుకున్నానని ఫార్ములా ప్రతినిధి అన్నారు.. అధికారులతో మాట్లాడి చెప్తా అన్నానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ-కార్ రేస్ ప్రతినిధి తనను కలవడంతోనే ఈ బండారం బయటపడిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఏసీబీ విచారణలో ఉన్నందున ఇప్పుడు పూర్తి వివరాలు చెప్పలేనని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఇక్కడ తానేం చెప్పినా కోర్టుకు వెళ్లి సీఎం తన మీద కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని కోర్టుకు చెప్పుకుందాం అనుకుంటున్నారని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ఫార్ములా సంస్థతో జరిగిన కేటీఆర్ లోపాయికారీ ఒప్పందం అంతా ప్రజల ముందు పెడతానని పేర్కొన్నారు. వెంటనే విచారణ జరపాలని.. అధికారులకు సూచించానన్నారు. ఇప్పటి వరకు నాలుగుసార్లు సభ జరిగింది.. కానీ దీని గురించి చర్చకి అడగలేదని అన్నారు. ట్విట్టర్ పిట్ట ఇన్నాళ్లు ఎక్కడ పోయాడు.. బీఆర్ఎస్ వాళ్లకు మెదడు కూడా పోయినట్టు ఉందని సీఎం దుయ్యబట్టారు. ఎక్కడికైనా వస్తా.. చర్చ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అవసరం అనుకుంటే వాళ్ల పార్టీ ఆఫీస్ కి ఐనా వెళ్తానని తెలిపారు. హెచ్ఎండీఏ ఖాతాలోని డబ్బులు లండన్ కంపెనీకి ఎలా వెళ్ళాయని సీఎం అడిగారు. ఈ- కార్ రేస్ అగ్రిమెంట్ రూ.55 కోట్లు కాదు.. రూ.600 కోట్లు అని ముఖ్యమంత్రి తెలిపారు. రూ. 600 కోట్లు లూటీ చేయాలని ఫార్ములా ఈ-రేస్ తెచ్చారని సీఎం పేర్కొన్నారు. నగదు బదిలీ చేయాలంటే ఆర్బీఐ అనుమతి ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఓఆర్ఆర్ టెండర్లు రద్దు చేయండని అంటున్నారు.. విచారణ జరగకుండా రద్దు చేస్తారా..? అని సీఎం ప్రశ్నించారు. విచారణ అడిగింది వాళ్ళే.. డిమాండ్ చేసింది వాళ్ళేనని సీఎం తెలిపారు. చర్చకు నేను వెనక్కి పోయే వాడినా అధ్యక్షా.. దేని మీద నైనా చర్చకు సిద్ధంగా ఉంటానని ముఖ్యమంత్రి చెప్పారు. హరీష్ రావు అడిగితేనే ఓఆర్ఆర్ పై సిట్ వేశామన్నారు. ఈ విషయంపై కేసీఆర్ ఇంట్లో గొడవ జరిగిందని తెలిపారు. ఇంటికి వెళ్లాక హరీష్ కు కొరడా దెబ్బలు ఉంటాయన్నారు. హరీష్ బాధను తాను అర్ధం చేసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.



## కేటీఆర్‌ను అప్రతిష్టపాలు చేయాలని కాంగ్రెస్ కుట్ర

### కావాలనే బీఆర్ఎస్‌పై బురదజల్లే యత్నం : హరీశ్‌రావు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కేటీఆర్‌ను అప్రతిష్టపాలు చేసి బీఆర్ఎస్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. అసెంబ్లీ నడిచే సమయంలో ఒక ఎమ్మెల్యేపై అక్రమ కేసు పెట్టారని చెప్పారు. ఫార్ములా-ఈ కార్ రేస్ అంశంలో స్పీకర్ చాంబర్‌లో కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. ఫార్ములా-ఈ కార్ రేస్ అంశంలో రకరకాల లీకులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తాము ఎలాంటి తప్పు చేయలేదన్నారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు ఫార్ములా-ఈ రేస్ నిర్ణయం తీసుకున్నామన్నారు. తాము తప్పు చేశామంటున్నారని, సభలో చర్చించి అదేదో చెప్పాలని డిమాండ్ చేశారు. తాము చేసింది ఎందుకు తప్పుకాదో ఈ సభ ద్వారా మేం కూడా ప్రజలకు చెబుతాం. మీరు పెట్టింది అక్రమ కేసు కాకుంటే ఈ సభలో చర్చించాలన్నారు. తాము తప్పు చేయలేదని.. రాష్ట్రం కోసం చేశామని కేటీఆర్ చెప్పారన్నారు. అక్రమ కేసు పెట్టినప్పుడు కేటీఆర్‌కు చెప్పుకునే అవకాశం ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ 420 హామీలపై నిలదీస్తున్నందుకు, లగచర్ల రైతుల తరపున పోరాటం చేస్తున్నందుకు కేటీఆర్‌పై కేసు పెట్టారని విమర్శించారు.

## తెలంగాణ భవన్ వద్ద భారీగా మోహరించిన పోలీసులు




**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ భవన్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఫార్ములా ఈ-కార్ రేసులో ఏసీబీ కేసు నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా అధికారులు భద్రత ఏర్పాటు చేశారు. కాగా, కాంగ్రెస్ సర్కార్ కుటిల ప్రయత్నంతో ఫార్ములా ఈ-కార్ రేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుపై కేసు నమోదైంది. ఈ-కార్ రేసింగ్‌లో రూ.54.88 కోట్లు దుర్వినియోగం చేశారనే అభియోగంతో కేటీఆర్‌పై ఎంఏయూడీ సెక్రటరీ దానకిశోర్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కి ఫిర్యాదు చేశారు. ఈ కేసుపై ఇప్పటికే పథకం ప్రకారం గవర్నర్ అనుమతి సైతం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం.. ఐఏఎస్ దానకిశోర్‌తో ఫిర్యాదు చేయించి, అరెస్టు చేసేందుకు కుట్రలు పన్నిందని బీఆర్ఎస్ శ్రేణులు విమర్శిస్తున్నాయి. గవర్నర్ నుంచి అనుమతి లభించిన వెంటనే ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాలని మంగళవారం సీఎస్ శాంతికుమారి ఏసీబీకి లేఖ రాశారు. దీంతో బుధవారం సాయంత్రం ఎంఏయూడీ సెక్రటరీ దాన కిశోర్ ఏసీబీకి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ఏసీబీ డీఎస్పీ మాజిద్ అలీఖాన్ తెలిపారు. ఎన్నికల నియమావళిని ధిక్కరిస్తూ, ప్రభుత్వ అనుమతి లేకుండా, ముందస్తు సమాచారం ఇవ్వకుండా రూ.54,88,87,043 కోట్లను యూకేకు చెందిన 'ఫార్ములా ఈ ఆపరేషన్స్ లిమిటెడ్' (ఎఫ్ఈఓ) కంపెనీకి హిమాయత్‌నగర్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు నుంచి బదిలీ చేయించారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈ మేరకు ఏ1గా మాజీ మంత్రి కేటీఆర్, ఏ2గా సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఇతరులపై కేసు నమోదు చేశారు. ఐసీపీ (బీఎన్ఎస్) 13(1) (ఏ), 13(2), సీపీయాక్ట్ 409, 120 (బీ) సెక్షన్స్ కింద అభియోగాలు మోపారు. ఈ మేరకు నాంపల్లి ఏసీబీ కోర్టుకు ఏసీబీ అధికారులు వివరణ ఇచ్చారు. రూ.10 కోట్లకు మించి బదిలీ జరిగితే ప్రభుత్వం, ఆర్థికశాఖ అనుమతి అవసరమని, సీజన్ 10 ఫార్ములా ఈ రేసింగ్‌కు స్పాన్సర్స్ లేక పోవడంతో హెచ్ఎండీఏ నిధులు మళ్లించారని, దీంతో విదేశీ కంపెనీకి చెల్లింపులతో హెచ్ఎండీఏకు అదనపు పన్ను భారమైందని దానకిశోర్ ఫిర్యాదులో పేర్కొన్నారు. కేటీఆర్ సహా ఇతర అధికారులను విచారించేందుకు ఏసీబీ డీజీ విజయ్‌కుమార్ బంజారాహిల్స్‌లోని కేంద్ర కార్యాలయంలో ప్రత్యేకంగా ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలో ప్రత్యేకంగా బృందాన్ని విచారణ కోసం ఏర్పాటు చేసినట్టు తెలిసింది. ఈ టీమ్‌లో పది మంది సిబ్బంది ఉన్నట్టు సమాచారం. విచారణ వివరాలు ఎప్పటికప్పుడు ఏసీబీ ఉన్నతాధికారికి, వారి నుంచి ప్రభుత్వానికి చేరేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్టు తెలిసింది. ఈ క్రమంలో కేటీఆర్‌కు త్వరలోనే విచారణ నోటీసులను ఏసీబీ అధికారులు ఇవ్వనున్నారు. ఇప్పటికే కేటీఆర్ ప్రెస్‌మీట్ పెట్టి రాష్ట్ర ప్రజలకు ఈ-కార్ రేస్ గురించి వాస్తవాలు వెల్లడించడంతో ఆయనను అక్రమంగానైనా అరెస్టు చేస్తారనే ప్రచారం జరుగుతున్నది. ఇప్పటికే పలు అక్రమ అరెస్టులతో ప్రభుత్వానికి చెడ్డపేరు రావడంతో కేటీఆర్ విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో అసెంబ్లీ ముగిసిన వెంటనే నోటీసులు అందజేస్తారని సమాచారం.

## అసెంబ్లీలో గందరగోళ వాతావరణం

### బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై వాటర్ బాటిళ్లు విసిరారని ఆరోపణ

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అధికార పార్టీ ఎమ్మెల్యే శంకర్ వాటర్ బాటిల్, పేపర్లు విసిరారు. విపక్ష సభ్యులకు చెప్పు చూపించాడని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆరోపించారు. ఆరో రోజు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఫార్ములా ఈ కార్ రేస్‌పై సభలో చర్చించాలని బీఆర్ఎస్ పట్టుపట్టింది. సమావేశాలు జరుగుతున్నప్పుడు కేటీఆర్‌పై కేసు పెట్టారని, అక్రమ కేసు పెట్టినప్పుడు ఆయనకు చెప్పుకునే అవకాశం ఇవ్వాలని హరీశ్ రావు స్పీకర్‌ను కోరారు. దీనికి స్పీకర్ ప్రసాద్ కుమార్ నిరాకరించడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూ భారతి బిల్లుపై చర్చను ప్రారంభించారు. అయితే ఫార్ములా రేస్‌పై చర్చించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే స్పీకర్ పోడియం వద్ద నిరసనకు దిగారు. దీంతో మంత్రి వెనుక సీట్లో కూర్చున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే శంకర్ ఆగ్రహంతో ఊగిపోయారు. తన చైర్‌లోనుంచి లేచి ప్రతిపక్ష ఎమ్మెల్యేలపైకి వాటర్ బాటిల్, పేపర్లు విసిరారు. కాగా, విపక్ష సభ్యులకు శంకరయ్య చెప్పు చూపించారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఎన్నికల హామీలపై చర్చ జరగాల్సిందే.. : తలసాని శ్రీనివాస్‌యాదవ్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవికాని హామీలు ఇచ్చిందని, ఇప్పుడు ఆ హామీలను నెరవేర్చడంలో విఫలమైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. ఆ హామీలపై చర్చ పెట్టాలని తాము కోరామని తెలిపారు. ఇవాళ ఉదయం శాసనసభ సమావేశాల ప్రారంభానికి ముందు మీడియా పాయింట్‌లో తలసాని మాట్లాడారు. ఫార్ములా వన్ రేసు సందర్భంగా అవినీతి జరిగిందంటూ తమ నాయకుడు కేటీఆర్‌పై కేసు పెట్టారని, ఫార్ములా వన్‌పై చర్చ జరగాలని తాము డిమాండ్ చేస్తున్నామని తలసాని వెల్లడించారు. శాసనసభలోతమ దళిత ఎమ్మెల్యేలకు చెప్పులు చూపించారని ఆయన ఆరోపించారు. సభ రికార్డులు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. తాము అన్ని విధాల సభకు సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

# ఫార్ములా-ఈరేస్ కేసులో అణాపైసా అవినీతి జరగలేదు

## న్యాయపరంగానే అన్నీ ఎదుర్కొంటాం : కేటీఆర్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఫార్ములా-ఈ రేస్ కేసులో అణాపైసా అవినీతి లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాటలతో ఈ కేసులో అవినీతి లేదని తేలిందన్నారు. ప్రొసీజర్ కరెక్ట్‌గా లేదని మాత్రమే అన్నారని చెప్పారు. ప్రభుత్వం కేసుపై ముందుకు వెళ్తే న్యాయపరంగా ఎదుర్కొంటామని చెప్పారు. హెచ్ఎండీఏ ఒక కార్పొరేషన్ అని, హైదరాబాద్ నగర ప్రగతికి పనికి వచ్చే ఏ కార్యక్రమానికైన డబ్బులు ఖర్చు చేయవచ్చని తెలిపారు. హెచ్ఎండీఏ చేసే ప్రతి పనికి ప్రభుత్వ అనుమతి అవసరం లేదని చట్టంలోనే ఉందన్నారు. దానికి ఆ మేరకు స్వతంత్రత ఉందని చెప్పారు. అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో కేటీఆర్ చిట్‌చాట్ చేశారు. ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో కొందరు తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. సీఎంను ఎవరో తప్పుదోవ పట్టిస్తున్నారా లేదా ముఖ్యమంత్రే అందరినీ తప్పుదోవ పట్టిస్తున్నారో అర్థం కావడంలేదని చెప్పారు. తనపై కేసు నిలవడదని స్పష్టం చేశారు. లీగల్‌గా ముందుకు వెళ్తామని, లంచ్ మోషన్ పిటిషన్‌పై కోర్టు తేలుస్తుందన్నారు.ఓఆర్ఆర్ లీజు అంశంలో సిట్ ఏర్పాటుపై కూడా కేటీఆర్ స్పందించారు. టీఓటీ పద్ధతి దేశంలో ఇప్పటికే అమలులో ఉందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు లీజు డబ్బును రైతు రుణమాఫీకి ఉపయోగించామని చెప్పారు. ఆర్థిక వనరుల సమీకరణపై అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ అనేక సూచనలు ఇచ్చింది. ఓఆర్ఆర్ నుంచి డబ్బులు సేకరించవచ్చని సూచించింది. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా జాతీయ రహదారులు నుంచి డబ్బులు సేకరిస్తున్న టీఓటీ తరహాలోనే ఓఆర్ఆర్ లీజు నుంచి డబ్బులను సేకరించాం. ప్రైవేట్ కంపెనీకి లబ్ధి చేకూర్చినట్టు ఆరోపిస్తున్న రేవంత్ ఆ కంపెనీతో లీజుని ఎందుకు రద్దు చేయడం లేదని ప్రశ్నించారు. గతంలో ఓఆర్ఆర్ లీజుపై రూ.లక్ష కోట్ల అవినీతి అంటూ రేవంత్ రెడ్డి మాట్లాడిన అడ్డగోలు మాటలపై హెచ్ఎండిఏ పరువు నష్టం కేసు వేసింది. ఇప్పటికీ ఆ కేసు అలాగే ఉంది. ముఖ్యమంత్రి ఓఆర్ఆర్‌పై అనేకసార్లు కుంభకోణం అని మాట్లాడారు. మరి ఆ లీజును ఎందుకు రద్దు చేయడం లేదన్నారు. రేవంత్ రెడ్డి మున్సిపల్, హోంశాఖ మంత్రిగా ఉన్నారు. ఇలాంటి సందర్భంలో సిట్ ద్వారా తన పరిధిలో ఉన్న అధికారులతో వాస్తవాలు ఎలా బయటకు వస్తాయి. తన సొంత శాఖ అధికారులతో దర్యాప్తు చేస్తే నిజాలు ఎలా బయటకు వస్తాయో రేవంత్ చెప్పాలి. అందుకే ఓఆర్ఆర్ లీజును వెంటనే రద్దుచేసి.. సిట్టింగ్ జడ్జితో కానీ రిటైర్డ్ జడ్జితో కానీ నిష్పాక్షిక విచారణ జరిపించాలి. ఒకవేళ కుంభకోణం జరిగి ఉంటే ఆయాచితంగా లబ్ధి జరిగిన కంపెనీని కాంట్రాక్టు ఎందుకు రద్దు చేయడం లేదు. సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించకుంటే ఇది మరొక రాజకీయ కక్ష సాధింపు కేసు అని ప్రజలు అనుకుంటారు. న్యాయమూర్తి ఏర్పాటు చేసే బృందం జాతీయ రహదారుల సంస్థ విధానాలను అధ్యయనం చేయాలని కూడా సూచిస్తాం. మాపై ఆరోపణలు చేసి కక్ష సాధింపుల కోసం మాత్రమే పరిమితం కాకుండా వాస్తవాలు తెలిసేలా మాట్లాడాలి. కోకాపేట భూములపై రూ.10 వేల కోట్ల కుంభకోణం అంటున్నారు. స్కామ్ అయితే ఆ భూముల అమ్మకాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలి' అన్నారు. ఎమ్మెల్యేలకు శిక్షణ ఇచ్చి స్పీకర్, ప్రతిపక్ష సభ్యులపైకి వాటర్ బాటిళ్లు, పేపర్లు విసరడం ఎలా అని శిక్షణ ఇచ్చారా అని కేటీఆర్ ప్రశ్నించారు. దళితుడు అంటూ పదే పదే చెప్పడం స్పీకర్ గౌరవాన్ని తగ్గించేలా చేయడమేనన్నారు.

## ఎడిటోరియల్




'స్వర్ణాంధ్ర విజన్-2047' డాక్యుమెంట్- అరచేతిలో వైకుంఠమా? త వారం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం ఆవిష్కరించిన 'స్వర్ణాంధ్ర విజన్-2047' డాక్యుమెంట్ .. నియో లిబరల్ విధానాలు మరింత త్వరితగతి అమలుకు రోడ్ మ్యాప్. అడ్డూ అదుపు లేని కార్పొరేట్ దోపిడీకి రెడ్ కార్పెట్. వికసిత భారత్ నిర్మాణం కోసం కేంద్రంలో నరేంద్ర మోడీ తీసుకొచ్చిన 'విజన్-2047'లో భాగంగా రాష్ట్రంలోనూ తీసుకొచ్చామని చంద్రబాబు, కూటమి నేతలు ప్రకటించారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రతిపాదించిన విజన్‌లో అణువణువూ మతతత్వ-కార్పొరేట్ విధానాల కలబోత కాగా.. అందులో భాగమే తమ 'కల' అంటున్నారు చంద్రబాబు. ప్రజలందరికీ సంపద, ఆరోగ్యం, సంతోషం అందించడమే లక్ష్యమని చెబుతున్నారు. పేదరికం లేని సమాజం, ఉపాధి- ఉద్యోగ కల్పన, నైపుణ్యం-మానవ వనరుల అభివృద్ధి, ఇత్యాది పది సూత్రాలు తమ విజన్‌కు ప్రాతిపదికగా పేర్కొన్నారు. 2047 నాటికి అందరికీ అక్షరాస్యత, 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, 42 వేల డాలర్ల తలసరి ఆదాయం, 60 శాతానికి పట్టణ జనాభా, రెండు శాతానికి నిరుద్యోగిత రేటు తగ్గింపు, 85 సంవత్సరాల సగటు ఆయు ప్రమాణం, 450 బిలియన్ డాలర్ల ఎగుమతులు లక్ష్యాలుగా ప్రకటించారు. ఈ 'కలలు' ఆకర్షణీయంగానే కనిపిస్తున్నప్పటికీ వాటి సాధనకు ఎంచుకున్న విధానాలే సదరు కలలను కల్లలు చేస్తాయి.రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పి-4 విధానాన్ని తారకమంత్రంగా జపిస్తోంది. ఇప్పటి వరకు మూడు 'పి' లు? పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి) వాడుకలో ఉంది. కొత్తగా పీపుల్, పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపిపి)? నాలుగు 'పి' ల ఫార్ములా తెర మీదికి తెచ్చారు.అందులో భాగంగానే విజన్ డాక్యుమెంట్ విడుదల వేదికపై నుంచి ఎక్కడ పరిశ్రమ వస్తే అక్కడి రైతులు భాగస్వాములు కావాలని చంద్రబాబు పిలుపునిచ్చినట్లున్నారు. దానర్థం కార్పొరేట్లు పరిశ్రమలు, ప్రాజెక్టులు పెడతారు. అందుకు కావాల్సిన భూములను రైతులు త్యజించాలన్నమాట. రైతుల భూములను కార్పొరేట్లకు ధారాదత్తం చేసే కుట్ర పి-4 సిద్దాంతం వెనుక దాగుంది. ఇప్పటికే మోడీ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థల భూములను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు మోనిటైజేషన్ పైప్‌లైన్ అంది. అడవులను, నదులను, సముద్రాలను, చివరికి జాతీయ రహదారుల, రైల్వే ట్రాక్‌ల వెంబడి భూములను సైతం కార్పొరేట్లకు అప్పగిస్తోంది. చంద్రబాబు స్వర్ణాంధ్ర విజన్ అందుకు భిన్నమైంది కాదు. ఆర్థిక హబ్‌లు, హైస్పీడ్ రైల్ నెట్‌వర్క్, రెండు మెగా పోర్టులు, రీసైక్లింగ్ క్లస్టర్, నౌకా నిర్మాణం, టూరిజం ప్రాజెక్టులు, ఎ.ఐ, డ్రోన్లు.. ఇవన్నీ ప్రైవేట్ కార్పొరేట్ల ప్రాపకం కోసమే. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాస్తా స్పీడ్ ఆఫ్ బిజినెస్‌గా మారిందీ అందుకే. ఇప్పటికే జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అదానీ ప్రదేశ్‌గా మార్చింది. పోర్టులు, విద్యుత్, సకలం అదానీకి సమర్పించారు. జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందన్న కూటమి తాను కూడా అదే బాటలో పయనిస్తోందనడానికి సెకితో సౌర విద్యుత్ ఒప్పందం కొనసాగింపు మంచి ఉదాహరణ.

## ఒక్కోసారి మంచి మాట్లాడినా వక్రీకరిస్తారు

### గతంలో తాను వ్యవసాయం దండగ అన్నట్లు ప్రచారం

### కేబినేట్‌లో మంత్రులతో సిఎం చిట్‌చాట్

ఏపీ కేబినెట్ సమావేశం ముగిసిన అనంతరం ఢిల్లీ పరిణామాలు, తాజా అంశాలపై చర్చ జరిగింది. ఢిల్లీలో జరుగుతున్న పరిణామాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై మంత్రులతో సీఎం మాట్లాడుతూ.. సున్నితమైన అంశాలపై ఒక్కోసారి మంచి ఉద్దేశంతో మాట్లాడినా, వాటిని వక్రీకరించే వారుంటారని చంద్రబాబు తెలిపారు. ఇదే సమయంలో గతంలో వ్యవసాయం దండగ అని తాను అనని మాటను అన్నట్లు తప్పుడు ప్రచారం చేసిన విషయాన్ని సీఎం గుర్తుచేసుకున్నారు. ఇవాళ అంబేద్కర్ విషయమై ఢిల్లీలో జరుగుతున్న వ్యవహారం ఈ తరహాలోనే ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో అంబేద్కర్‌కు తగిన గౌరవం లభించలేదని, అంబేద్కర్ ఎన్నికల్లో ఓడిపోయింది కాంగ్రెస్ హయాంలోనే అనే విషయాన్ని చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. వీపీ సింగ్ హయాంలో పార్లమెంట్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారని, అంబేద్కర్‌కు ఎవరి ద్వారా గుర్తింపు వచ్చిందనే తదితర అంశాలపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇకపోతే పార్లమెంటులో జరిగిన పరిణామాలు ఫోన్‌లో మంత్రి లోకేష్‌కు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వివరించారు. సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు కొనసాగించాలని నిర్ణయించారు. శాఖల్లో దస్త్రాలు పేరుకు పోతుండటం, మంత్రులు సక్రమంగా సాంకేతికత వినియగించక పోవటంపై సీఎం చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. మంత్రుల పనితీరును తాను ప్రత్యేకంగా మానిటర్ చేస్తున్నానని ముఖ్యమంత్రి తెలిపారు. మంత్రి వద్దకు ఏదైనా దస్త్రం వచ్చి ఎంత సేపు పెండింగ్‌లో ఉంటోందో ప్రతీదీ తనకు తెలుసని ఈ సందర్భంగా చెప్పారు. ఇంచార్జ్ మంత్రులు ఇంకా కొందరు జిల్లాలకు వెళ్లకపోవటంపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు పాలసీలు లోతుగా చదువుకోవాలని హితవుపలికారు. కొంతమంది అసలు అధ్యయనం చేయడంలేదన్నారు. స్థానిక సంస్థల చైర్మన్‌ల పదవీకాలం నాలుగు ఏళ్ల నుంచి రెండున్నర సంవత్సరాలకు తగ్గించాలని వచ్చిన ప్రతిపాదనను కేబినెట్ తిరస్కరించింది.

రాజ్యాంగం అంటే గౌరవం లేని పార్టీగా ముద్రపడిన భారతీయ జనతా పార్టీ రంగు ఎట్టకేలకు బయటపెట్టుకుంది. పార్లమెంట్ సాక్షిగా సాక్షాత్తు హోం మంత్రి అమిత్ షా ఆరెస్సెస్ ప్రతినిధిగా మారిపోయారు. అంటూ ప్రతిపక్షాలు మాటల తూటాలను సంధిస్తున్నాయి. అంబేద్కర్‌ను ప్రస్తావిస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారానికి దారితీశాయి.





# అంబేద్కర్ కేంద్రంగా రాజకీయ దుమారం

రాజ్యాంగ వజ్రోత్సవాలపై రాజ్యసభలో రెండు రోజుల చర్చకు మంగళవారం ఆయన బదులిచ్చారు. ఆ సందర్భంగా కాంగ్రెస్‌ను విమర్శిస్తూ అంబేద్కర్ ప్రస్తావన తెచ్చారు. 'అంబేద్కర్, అంబేద్కర్ అనడం వాళ్లకు ఇప్పుడో ఫ్యాషనైపోయింది. అన్నిసార్లు దైవనామ స్మరణ చేస్తే కనీసం ఏడు జన్మల దాకా స్వర్గమన్నా దక్కేది' అంటూ ఎద్దేవా చేశారు. అంబేద్కర్‌ను పదేపదే అవమానించిన చరిత్ర కాంగ్రెస్‌ది. ఇప్పుడు అంబేద్కర్ పేరును ఓటుబ్యాంకు రాజకీయాల కోసం వాడుకుంటున్నారు. అంటూ కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. అయితే అమిత్ షా చేసిన 'అంబేద్కర్ - దైవ నామస్మరణ' పోలిక తీవ్ర విమర్శలకు దారితీసింది. బుధవారం జాతీయ రాజకీయాలు వాటిచుట్టే తిరిగాయి. దీనిని కాంగ్రెస్ అవకాశంగా మార్చుకుంది. రాజ్యాంగ నిర్మాతనే గాక దేశంలోని దళితులందరినీ అమిత్ షా తీవ్రంగా అవమానించారని కాంగ్రెస్‌తో పాటు విపక్షాలన్నీ మండిపడ్డాయి. ఆయన తక్షణం బహిరంగంగానూ, పార్లమెంటులోనూ క్షమాపణ చెప్పాలంటూ డిమాండ్ చేస్తున్నాయి. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఓ అడుగు ముందుకేసి, షా తక్షణం రాజీనామా చేయాల్సిందే. లేదంటే ప్రధాని మోదీయే ఆయన్ను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ పట్ల మోడీ ఏమాత్రం గౌరవమున్నా బుధవారం అర్ధరాత్రిలోపు ఈ పని చేయాలి అంటూ అల్టిమేటం జారీ చేశారు. అయితే, అందుకు భిన్నంగా ప్రధాని మోడీ తన ట్వీట్లలో హోం మంత్రిని వెనకేసుకొచ్చారు. ఎప్పటిలాగే కాంగ్రెస్ మీద మండిపడ్డారు. బీజేపీ అహంభావ ధోరణికి, అంబేద్కర్‌పై వారికున్న ద్వేషానికి అమిత్ షా వ్యాఖ్యలు అద్దం పట్టాయని ఖర్గే మండిపడ్డారు. అంబేద్కర్‌కు, రాజ్యాంగానికి ఏమాత్రం గౌరవం ఇవ్వొద్దని మనుస్మృతి సిద్ధాంతాన్ని ఆచరించే బీజేపీ, ఆరెస్సెస్ నిర్ణయించుకున్నాయని ఆరోపించారు. మనుస్మృతికి చోటివ్వలేదంటూ రాజ్యాంగ ప్రతిని, అంబేద్కర్ దిష్టి బొమ్మలను తగలబెట్టిన చరిత్ర బీజేపీది అని ఆరోపించారు. ఉభయ సభలు వాయిదా పడ్డాక పార్లమెంటు ప్రాంగణంలో విపక్షాలన్నీ అమిత్ షా వ్యాఖ్యలపై ఆందోళనకు దిగాయి. నేతలంతా నల్లజెండాలు, ప్లకార్డులు చేతబట్టి నిరసన వ్యక్తం చేశారు. రాహుల్‌గాంధీ, ప్రియాంకతో పాటు తృణమూల్, ఆప్, ఆర్జేడీ, ఎస్పీ, శివసేన (యూబీటీ), వామపక్షాల నేతలు పాల్గొన్నారు. అమిత్ షా ఇలాగే మాట్లాడితే దేశమంతటా అగ్గి రాజుకుంటుందని ఖర్గే హెచ్చరించారు. కాగా, అమిషా వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం దేశవ్యాప్తంగా నిరసనలకు దిగింది కాంగ్రెస్. అన్ని రాష్ట్రాలు, జిల్లాల్లోని తమ పార్టీ ప్రధాన కార్యాలయాల వద్ద ఆందోళనలు చేపట్టింది. మరోవైపు, తన వ్యాఖ్యలను ప్రతిపక్షాలు వక్రీకరించాయని అమిత్ షా వివరణ ఇచ్చారు. అయితే ఇలాంటి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ చేసి ఉంటే బీజేపీ నేతలు ఏ రేంజ్ లో రాజకీయ దుమారం లేపేవారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పటికీ రాహుల్ గాంధీ ఏ మాట్లాడినా అందులోంచి ఏదో ఒక మాటను పట్టుకుని నానా యాగీ చేసిన చరిత్ర బీజేపీ కి లేదా? ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అమిత్ షా వ్యాఖ్యలను వక్రీకరించిందే అనుకుందాం..ఇలాంటి రాజకీయాలు మొదలు పెట్టిందే బీజేపే అంటే కాదనగలమా? కనుక, ఏ రాజకీయ పార్టీ అయినా ప్రత్యర్థులను ఇరకాటంలో పెట్టే అవకాశం కోసమే చూస్తుంది. ఇప్పుడు విపక్షాలు అదే పని చేస్తున్నాయి. అంబేద్కర్ విషయంలో గతంలో నెహ్రూ హయాంలో ఏం జరిగిందో ఈ తరానికి తెలియకపోవచ్చు. కానీ ప్రజలకు ఇప్పుడు జరుగుతున్నది మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. దీనిని బీజేపీ పెద్దలు గుర్తించాలి. ఏదేమైనా సున్నితమైన అంశంపై మాట్లాడే సందర్భంలో కేంద్రం హోం మంత్రి చేసిన వ్యాఖ్యలు ఆశ్చర్యం కలిగిస్తోంది. సాధారణంగా విపక్షాల విమర్శలు, ఆరోపణలను ప్రధానీ, హోం మంత్రి ఏ మాత్రం పట్టించుకోరనే భావన ప్రజల్లో నెలకొని ఉంది. మణిపూర్ అల్లర్ల పైనే ప్రధాని చాలా కాలం వరకు స్పందించలేదు. మొక్కుడి స్టేట్ మెంట్ ఇచ్చి సరిపెట్టారు. అలాంటి మోడీ కూడా ఇప్పుడు స్పందించాల్సి వచ్చింది. ఇక అమిత్ షా ఏకంగా మీడియా ముందుకు వచ్చి స్వయంగా వివరణ ఇవ్వాల్సి వచ్చింది. దీనిని బట్టి విషయం ఎంత సున్నితమైనదో అర్థం చేసుకోవచ్చు. ఎందుకంటే విషయం రాజ్యాంగ రచయిత కు సంబంధించినది కాబట్టి. దేశంలోని వర్గాలు పూజ్యనీయులుగా చూడాల్సిన వ్యక్తి. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఇదే ఎజెండా. అంబేద్కర్ ను అమిత్ షా అవమానించారని చెప్పి విమర్శలు చేయడం. దళిత నేతలతో ఉద్యమాలు చేయించడం. అయినా అమిత్ షా వంటి నేతకు అంబేద్కర్ గురించి వ్యతిరేకంగా మాట్లాడితే రాజకీయం ఎలా ఉంటుందో తెలియదా.. తెలిసి కూడా మాట్లాడతారా?.

# సినిమా-రాజకీయం.. ఏం జరుగుతోంది?

ప్రజలు సినిమాని విపరీతంగా ప్రేమిస్తారు. హీరోలను ఆరాధిస్తారు. ఒకప్పుడు దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమకు మద్రాస్ కేంద్రంగా ఉండేది. కేవలం

సినీ తారలను చూసేందుకే తెలుగు టూరిస్టులు మద్రాసు వెళ్లేవారు. ఎన్‌టి రామారావు, నాగేశ్వరరావు, కృష్ణ, శోభన్ బాబు వంటి అగ్రనటులు ..వాణిశ్రీ, జయసుధ, జయప్రద,శ్రీదేవి, అంతకు ముందు తరంలో సావిత్రి, జమున, క్రుష్ణ కుమారి వంటి తారలను చూడకుండా వచ్చేవారు కాదు. ప్రతి రోజు ఉదయం నిర్ణీత సమయంలో తారలు తమ బాల్కనీ నుండి అభిమానులకు దర్శనం ఇస్తుండేవారు. కాసేపు వారితో ముచ్చటించేవారు. మొదటి నుంచీ సినీ ప్రేక్షకులకు నటీనటుల పట్ల ఆరాధ్య భావన ఉంది. అభిమాన సంఘాల హడావుడి సంగతి సరేసరి. అయితే అప్పట్లో నిర్మాత దర్శకులు సామాజిక స్పృహ, సామాజి బాధ్యతతో సమకాలీన అంశాలు ఇతివృత్తంగా సినిమాలు తీసేవారు. అలాగు ఇంటిల్లిపాది చూడదగిన కుటుంబ కథా చిత్రాలు, కామెడీ మూవీస్ ఎక్కువగా వచ్చేవి. హీరోలు కూడా అలాంటి కథలకు ప్రాధాన్యం ఇచ్చేవారు. అయితే ఇప్పుడు అది లోపించింది. నటులుగా తమకు సమాజంపై బాధ్యత ఉంటుందని భావించే సినీతరం తగ్గిపోయింది. తప్పు పనులు చేయకూడదు, చేస్తే వాటి ప్రభావం తమ వ్యక్తిత్వంపై, సినీప్రస్థానంపై పడుతుందనే ఆలోచన, భయం ఇప్పటి సినిమావాళ్లలో తక్కువగా ఉంది.సినిమాల్లో వ్యాపారధోరణి పెరిగి ప్రేక్షకులు, అభిమానులను సినిమా విజయానికి, రాబడికి వాడుకోవటం జరుగుతోంది. నేటి సినిమావాళ్లు ప్రజలకు ఇచ్చేదేమీ లేకున్నా, జనం సొమ్ముతో బ్జడెట్‌ను ఎలా రాబట్టుకోవాలో అనే ఆలోచనే వారికి ప్రధానమైంది. ఇలా క్రమంగా పాత విలువలకు దూరమవుతూ సినీజీవులు రకరకాల సమస్యలను సృష్టిస్తున్న ఉదంతాలు ఈ మధ్య వరుస కడుతున్నాయి. తెలంగాణలో ప్రభుత్వం మారిన తర్వాత ఉత్పన్నమైన కొన్ని సంఘటనలు రాజకీయ దుమారాన్నికూడా రేపాయి. సాధారణంగా రాజకీయ పార్టీలు సినిమావాళ్లతో మంచి సంబంధాలనే నెరుపుతుంటాయి. ఎన్నికల ప్రచారానికి వాడుకోవచ్చని మర్యాద ఇస్తుంటారు. అయితే ఈ మధ్య లోబ్జడెట్ సినిమాలు పెరిగి పెద్దనటుల సినిమాలు తగ్గిపోతున్నాయి. పాన్ ఇండియా సినిమాలపై పెట్టిన డబ్బు కోసం యువతను ఆకర్షించే పనిలోపడి పరిశ్రమ కుటుంబ ప్రేక్షకులకు దూరమవుతోంది. దీనివల్ల సినిమావాళ్లపై రాజకీయ పార్టీలకు గురి కూడా తగ్గిపోతోంది. వారిని ప్రత్యేకంగా చూడాలనే అవసరం కూడా ఇప్పుడు కానరావడం లేదు. దీనికి కారణం సినిమావాళ్ల తీరే ప్రధానమని చెప్పవచ్చు. తమ హీరోలను ఏమైనా అంటే ఊరుకొనేది లేదు అనే వీరాభిమాన ప్రేక్షకులు కూడా కరువవుతున్నారు. ఈ మధ్య హీరో నాగార్జున ఫంక్షన్ హాల్‌ను హైడ్రా యంత్రాలు నిట్టనిలువునా కూల్చేసినా అడిగేనాథుడే లేకుండాపోయాడు. తప్పు ఆయనదా కాదా అనే విషయం పక్కనపెడితే ప్రముఖ హీరోగా పేరు, గుర్తింపు ఉన్నా ఆయన్ని తాకడానికి ప్రభుత్వం వెనుకాడలేదు. పైగా హైదరాబాద్

చెరువుల పరిరక్షణకు బయలుదేరిన ఆ ప్రభుత్వ సంస్థ ఏకంగా నాగార్జున షెడ్ల నేలమట్టంతోనే తన పనికి శ్రీకారం చుట్టింది. చెరువు ఒడ్డుపై 2010లో

నిర్మించిన ఈ కట్టడం కోర్టు స్టేపై కొనసాగి 14 ఏళ్ల తర్వాత ఆగస్టు 24 న కూల్చివేతకు గురైంది. ఈ చర్యతో సినిమావాళ్లంటే గొప్పేమీ కాదని ప్రభుత్వం

చేతల ద్వారా రుజువు చేసింది. మామూలు మనుషులకు, సినిమావాళ్లకు తేడా ఏమి లేదని మొత్తం సినీ పరిశ్రమకే రేవంత్ సర్కారు షాకిచ్చింది. దెబ్బ

మీద దెబ్బగా నాగార్జున కుటుంబాన్ని మంత్రి కొండా సురేఖ వార్తల్లోకి లాగారు. నాగార్జున కొడుకు విడాకుల విషయంలో కెటిఆర్ ప్రమేయం ఉందంటూ ఆవిడ సినీరంగానికి, రాజకీయాలకు కొత్త ముడివేశారు.సినీ పరిశ్రమ యావత్తు మంత్రి మాటల పట్ల మూకుమ్మడిగా తీవ్ర అభ్యంతరం తెలపగా చిన్న మాటతో ఆమె కథ ముగించారు. తన ప్రతిష్ఠకు భంగం కలిగిందని కెటిఆర్ కోర్టుకు వెళ్లారు. కానీ నాగార్జున పరివారం మాత్రం ఇది ఇంతటితో ఆగితే చాలనుకున్నారు. ప్రభుత్వంలో ఉన్న ఒక మహిళా మంత్రితో యుద్ధానికి దిగితే మరింత చిక్కుల పాలవడమే అని వారు అనుకున్నారేమో. ఇలా ఘనమైన అక్కినేని వారసత్వం తల దించుకోక తప్పలేదు. నటుడు మోహన్ బాబు ఇటీవల ఒక టివి ఛానల్ రిపోర్టర్‌పై దాడి చేసిన విషయం తెలిసిందే కదా. 2007లో ఆయనకు పద్మశ్రీ అవార్డు వచ్చింది. 1995 -2000 మధ్య కాలంలో రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. 1993 నుండి ఓ విద్యాసంస్థను

నడుపుతున్నారు.అలాంటి వ్యక్తి విలువలన్నీ మరచి తీవ్ర ఆవేశంతో ఛానల్ మైకును లాక్కొని విలేకరి తలపై తీవ్రంగా కొట్టిన దృశ్యాలు అందరు చూశారు.

72 ఏళ్ల వయసులో సహనం, సంయమనాన్ని మరిచిన ఆయన ఈ దుశ్చర్యతో తీవ్ర విమర్శను ఎదుర్కోక తప్పలేదు. విలేకరులు రో÷-డదెక్కి ఆందోళన చేశారు. కోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించింది. 'మోహన్ బాబు పరారీ -పోలీసు బృందాల గాలింపు' అని టివి స్క్రోలింగ్స్ వచ్చాయి. ఐదు రోజుల తర్వాత ఆయన దిగి వచ్చి హాస్పిటల్‌కు వెళ్లి ఆ విలేకరి ముందు పశ్చాత్తాపం ప్రకటించక తప్పలేదు. ఇక ఇప్పుడు ఫోకస్ అంతా అల్లు అర్జున్‌పై పడింది. పుష్ప 2 ప్రీమియర్ షోకు వచ్చిన ఓ కుటుంబం తీవ్రంగా నష్టపోయింది. హీరో అల్లు అర్జున్ రాకతో ఏర్పడ్డ తొక్కిసలాటలో ఇల్లాలు చనిపోగా, ఓ బాలుడు చావు బతుకుల్లో ఉన్నాడు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితుల్లో అల్లు అర్జున్ పేరు కూడా చేర్చారు.13వ తేదీన ఆయనను పోలీసులు అరెస్టు చేసి చంచల్ గూడ జైలుకు తరలించగా అదే రోజు సాయంత్రం మధ్యంతర బెయిల్ లభించింది.14 ఉదయం విడుదలై ఇంటికి చేరుకున్నారు. విషాదంలో ఉన్న కుటుంబాన్ని హీరో పరామర్శించకపోవడంపై పలు విమర్శలు వస్తున్నాయి. దీనికి తోడు ఆయన అరెస్టు, విడుదలపై సినీ పరిశ్రమ చేస్తున్న సందడి అతిగా ఉందని అంటున్నారు. అయితే రకరకాల వీడియో క్లిప్పింగ్స్‌తో నెటిజన్లు ఈ సందర్భానికి రాజకీయ రంగు పులుముతున్నారు. సినిమా కార్యక్రమంలో అల్లు అర్జున్ తెలంగాణ ముఖ్యమంత్రి పేరును మరిచిపోయి తడబడడం ఒక వీడియోలో ఉంది. ఈ అరెస్టుతో రేవంత్ బదులు తీసుకున్నాడని చెప్పుకుంటున్నారు. సినిమా పరిశ్రమలో బలమైన ఈ కుటుంబం రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌ను తికమక పెట్టినా ఆశ్చర్యం లేదు. అల్లు అర్జున్ అరెస్టు విడుదల చూస్తుంటే రాష్ట్రం లోపలేస్తే కేంద్రం విడిపించినట్లుంది. ఇదే కోణంలో విభేదాలు పెరగవచ్చు. ఈ సంఘటనల నేపథ్యంలో- ఫక్తు వ్యాపారంగా మారిన సినీ పరిశ్రమపై ప్రభుత్వం కఠినంగానే ఉండాలి. ప్రీమియర్ షోలు, మొదటి వారాల ప్రదర్శనల టికెట్ల ధరల పెంపు, భారీ ప్రమోషన్ ఫంక్షన్లకు అనుమతి లాంటి విషయాలను పునఃసమీక్షించాలి. పుష్ప తొక్కిసలాట తర్వాత ఇకపై స్పెషల్ షోలు, అధిక ధరలు ఉండవని మంత్రి కోమటి రెడ్డి అన్నట్లు వార్తల్లో వచ్చింది. ప్రభుత్వం దానికి కట్టుబడి ఉంటుందో లేదో చూడాలి. ఉంటే మాత్రం ప్రేక్షకుల బాధలు తీరటమే కాదు పరిశ్రమకు కూడా అది మేలే చేస్తుంది.

# అమిత్‌షా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి

## మండల కన్వీనర్ జాజాల రుద్రకుమార్



**గండిపేట్(క్రైం మిర్రర్):** గండిపేట మండల బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆరెమైసమ్మ చౌరస్తా వద్ద కేంద్ర హోంమంత్రి అమిత్‌షా డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అవమానకరంగా మాట్లాడాన్ని నిరసిస్తు రాస్తారోకో నిర్వహించారు. సీపీఐ నాయకులు దప్పు ప్రవీణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జాజాల రుద్రకుమార్ ముఖ్య అత్యిధిగా హజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో అమిత్‌షా పార్లమెంటు సాక్షిగా దేశంలో ప్రధానమైన మంత్రి పదవిలో ఉండి అవమానకరమైన వాఖ్యాలు మాట్లాడడం దారుణం అమిత్‌షా మనువాద మైకంలో మాట్లాడుతున్నాడన్నారు. తరతరాలుగా ఈ దేశంలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓసీలో ఉన్నటువంటి పేదల కోసం అన్ని కులాలు అన్ని మతాలు సమానంగా ప్రధానంగా దేశంలో ఉన్న మహిళలకు పురుషుల్లో సగభాగంగా హక్కులు కావాలని ఆయన పొందుపరిచిన రాజ్యంగంలో ఉన్న ఆధారంగా దేశ సంపదనను పంచుకోవాలని మనుషులంతా ఒక్కటే అని ఈ దేశం ముందుకు ఎలా వెళ్లాలో దారి చూపిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కోనియాడారు. అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షా మంత్రి పదవికి రాజీనామా చేయాలని దేశ ప్రజలందరికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎం.అశోక్, సిఐటియూ బీసీడబ్ల్యు రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు బచ్చలకూర స్వామి, వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు యాదగిరి, నాయకులు సుభాష్, నర్సింహ్మా, రాము, మల్లయ్య, ఈశ్వర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గురుకులాల్లో సమస్యల పరిష్కరించాలి: ఎస్ఎఫ్ఐ

**క్రైమ్ మిర్రర్,మిర్యాలగూడ:** ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గురుకులాల్లో సర్వే నిర్వహించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం. రవినాయక్ మాట్లాడుతూ..గురుకులాల్లో రెగ్యులర్ వార్డెన్లను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రస్తుతం పాఠాలు చెప్పే టీచర్లను వార్డెన్లుగా నియమించడం వల్ల విద్యా ప్రదానంలో లోపాలు వస్తున్నాయని వారు విమర్శించారు. తగిన గైడ్లైన్‌లు లేకుండా స్కూల్ టైం టేబుల్ అమలు చేయడం వల్ల విద్యార్థులు చలికాలంలో ఉదయం 8 గంటలకు పాఠశాలకు వెళ్లడం కష్టంగా మారిందన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన మెసు మెనూను అమలు చేయకుండా, విద్యార్థులకు ఇష్టానుసారంగా భోజనం అందించడం సరైన నిర్ణయం కాదని ఎస్ఎఫ్ఐ నాయకులు పేర్కొన్నారు. పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కొత్త మెస్ ఛార్జీలను,స్పష్టమైన మెనూను ప్రకటించాలని డిమాండ్ చేశారు.అద్దె భవనాల్లో నిర్వహణ జరుగుతున్న గురుకులాలకు సొంత భవనాలను నిర్మించాలని, అలాగే శుభ్రత కొరతకు పరిష్కారంగా స్కావెంజర్లను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్, సైదా నాయక్, దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, నాయకులు న్యూమాన్, ప్రసన్న, కవిత తదితరులు పాల్గొన్నారు.



# నెక్నాంపూర్‌లో ఘనంగా కలజాత కమ్యూనిటీ ఈవెంట్స్

**గండిపేట్(క్రైం మిర్రర్):** నార్సింగి మున్సిపాలిటీ నెక్నాంపూర్‌లో కలజాత కమ్యూనిటీ ఈవెంట్ విజయవంతంగా నిర్వహించారు. ఎవర్నార్త్ మద్దతుతో ఈ ఈవెంట్‌లో అంగన్‌వాడీ కేంద్రాల గురించి అవగాహన పెంచడమే లక్ష్యంగా, మండల అంగన్‌వాడీ టీచర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారన్నారు. గండిపేట మండలంలోని ఐదు అంగన్‌వాడీ కేంద్రాలను అభివృద్ధి చేయడానికి యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ చేస్తున్న కృషిలో భాగంగా ఈ కార్యక్రమాన్ని అస్మా, మహేశ్వరి ఆధ్వర్యంలో నినర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి కౌన్సిలర్ ఉషారాణి, అంగన్‌వాడీ టీచర్లు, అయాలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ని అవమానించిన అమిషా వెంటనె రాజీనామా చేయాలి

## మెదక్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వరిగుంతం కృష్ణ డిమాండ్



**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి డిసెంబర్ 20 :** అంబేద్కర్ ని అవమానించిన కేంద్రఅమిషా వెంటనె రాజీనామా చేయాలని డాక్టర్ వరిగుంతం క్రిష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం దౌల్తాబాద్ లో ఆయన విలేకరుల సమావేశంలో మెదక్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వరిగుంతం కృష్ణ మాట్లాడుతూ భారతదేశ ప్రజల అసలైన దేవుడు అంబేద్కర్ అన్నారు. పార్లమెంట్ సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి అంబేద్కర్ని ఏకవచంతో కించపరుస్తూ కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడడం సరైంది కాదని ఆయన అన్నారు. అమిత్ షా అంబేద్కర్ గారికి బే షరతుగా క్షమాపణ చెప్పాలని కృష్ణ డిమాండ్ చేశారు. అంబేద్కర్ అంబేద్కర్ అంటూ ఆయన పేరు ఎందుకు తలుస్తారని అంబేద్కర్ ఏమైనా దేవుడా అని సంబోధించడం అమిత్ షాక్ కి తగునా అని ప్రశ్నించారు. అదేవిధంగా అంబేద్కర్ లేకుంటే రాజ్యాంగం ఉండేదా రాజ్యాంగం పట్ల ఈ బిజెపి వారికి ఎందుకు ఇంత ఈర్ష ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను విభజించి పాలించి మతకలాహలతో భారతదేశంలో విధ్వంసం చేయడానికి కుట్ర పన్నుతుందని ఆయన మండిపడ్డారు. రాజ్యాంగమే లేకపోతే రిజర్వేషన్ ఉండేదా నువ్వు రెండోసారి హెూం మినిస్టర్ అయ్యేవాడివా ఖబర్దార్ అమీషా అంటూ అమీషాపై డాక్టర్ వరిగుంతం కృష్ణ అగ్రహం వ్యక్తం చేశారు. మండిపడ్డారు.

# అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వాక్యాలకు నిరసన: డి ఎస్ పి

## భారత రాజ్యాంగం పూర్తిస్థాయి లో అమలైతే భూతల స్వర్గాన్ని చూడవచ్చు

## డి ఎస్ పి మండల అధ్యక్షుడు సుధాకర్ మహారాజ్





**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బీజేపి కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వాక్యాలకు ఖండిస్తూ శుక్రవారం అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మండల అధ్యక్షుడు ఇరిగి సుధాకర్ మహారాజ్ మాట్లాడుతూ దేశంలో వున్న ప్రజలు అందరూ దేవుణ్ణి మొక్కి తే స్వర్గానికి వెళ్తారో లేదు తెలియదు, భారత రాజ్యాంగం గురించి తెలుసుకొని స్మరించు కుంటే భారత రాజ్యాంగం 100% దేశంలో అమలు అయితే భూమి మీదనే భూతల స్వర్గాన్ని చూడవచ్చు అని అన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలతో పాలతో అభిషేకం చేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో మండల నాయకులు నరేందర్, ప్రశాంత్, శివన్, యాదగిరి, అంజి, రఘు, మహేష్, సంజీవ తది తరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో లోపాలు లేకుండా చేపట్టాలి

## బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర




**గండిపేట్(క్రైం మిర్రర్):** ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. ఉదయం కార్పొరేషన పరిధిలోని 12వ డివిజన్‌లో వికర్ సెక్షన్ కాలనీ, హిమాయత్‌సాగర్, 14వ డివిజన్‌లోని జేఎన్‌ఆర్‌ఎం పీరంచెరువు, 18వ డివిజన్‌లోని వీబీఎస్ కాలనీలలో సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీశైలం, వార్డు ఆఫీసర్, బిల్ కలెక్టర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వందశాతం చెత్త సేకరణ జరగాలి

## బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర

**గండిపేట్(క్రైం మిర్రర్):** ఇంటింటి చెత్త సేకరణ వంద శాతం నిర్వహించాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. శుక్రవరం ఉదయం 5 గంటలకు 4వ డివిజన్‌లో మాధవినగర్, 5వ డివిజన్‌లో సౌభాగ్యనగర్, 6వ డివిజన్‌లో పిఅండ్‌టి కాలనీలలో చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు మల్లేష్, కృష్ణ, లక్ష్మినారాయణ, రాము తదితరులు పాల్గొన్నారు.



# మార్కండేయ దేవాలయములో మహిళా భక్తుల బజన కీర్తనలు



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ భక్త మార్కండేయ స్వామి దేవస్థానంలో మార్గశిరం మాసం సందర్భంగా మహిళా భక్తుల భజన కీర్తనలు ఆకట్టుకుంటున్నాయి..ప్రతి సోమవారం ,శుక్రవారం రోజు మహిళా భక్తులతో భజన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆలయ అర్చకులు తిరందాసు ప్రవీణ్ కుమార్ తెలిపారు..

# ఆశాల రాష్ట్ర బస్ జాతను జయప్రదం చేయాలి

## కాటేదాన్‌లో జాత పోస్టర్ ఆవిష్కరణ

**గండిపేట్(క్రైం మిర్రర్):** ఆశ రాష్ట్ర బస్ జాత ఈ నెల 30వ తేదీన రంగారెడ్డి జిల్లాకు వస్తున్న నేపథ్యంలో జయప్రదం చేసేందుకు ఆశావర్కర్లంతా కషి చేయాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం.చంద్రమోహన్, జిల్లా ఆశావర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షురాలు జి.కవితలు కోరారు. ఈ మేరకు కాటేదాన్ కార్యాలయంలో ఆశావర్కర్ల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన రంగారెడ్డి జిల్లాకు ఆశా రాష్ట్ర బస్ జాత వస్తున్న సందర్భంగా రంగారెడ్డి జిల్లాలోని ఆశాలు అందరూ కూడా జాతను జయప్రదం చేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఆశావర్కర్ల అందరికి ఎన్నికల మేనిఫెస్టోలో 18 వేల రూపాయల వేతనం ఇస్తామని, ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత, పర్మినెంట్ చేస్తామని వాగ్ధానం ఇచ్చి సంవత్సర కాలం అవుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని బస్సు జాత కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని కార్మికు లందరి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల, భాగ్య, శోభ, నవనీత, సంధ్య, ఆశా జిల్లా నాయకులు పాల్గొన్నారు.



# అసెంబ్లీలో స్పీకర్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన జుక్కల్ ఎమ్మెల్యే



**పిట్లం క్రైమ్ మిర్రర్:** అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల రౌడీయిజం,దళిత స్పీకర్ మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు.శుక్రవారం అసెంబ్లీలో ధరణి స్థానంలో భూభారతి బిల్లు ప్రవేశపెట్టే సమయంలో,ఉద్దేశ్యపూర్వకంగానే సభను తప్పు దారి పట్టించే విధంగా,ఫార్ములా,ఈ కార్ రేసులో జరిగిన అక్రమాల పట్ల కేటీఆర్ మీద ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసిన అంశం గురించి చర్చ పెట్టాలని హరీష్ రావు నేతృత్వంలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దౌర్జన్యానికి దిగుతూ,దళితుడైన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని అవమానపరిచేవిధంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పీకర్ మీద పేపర్లు విసురుతూ,వెల్ లోకి దూసుకెళ్లి దాడికి యత్నించిన తీరు పట్ల జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అసెంబ్లీలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...దళితుడు స్పీకర్ గా ఉన్నందుకే మాజీ సీఎం,ప్రతిపక్ష నాయకులు కేసీఆర్ అసెంబ్లీకి రావడంలేదని,పార్లమెంట్ లో కేంద్ర మంత్రి అమిత్ షా రాజ్యాంగ ప్రధాత బాబా సాహెబ్ అంబేద్కర్ ని అవమానించే విధంగా వ్యాఖ్యలు చేశారని,ఇక్కడ తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దళిత స్పీకర్ మీద దాడికి యత్నించారని విచారం వ్యక్తం చేశారు.తెలంగాణ అసెంబ్లీ చరిత్రలో ఇది ఒక చీకటి రోజుగా అభివర్ణించారు.శాసనసభ సమావేశాలు జరుగుతున్నప్పుడు సభలో ప్లకార్డులు ప్రదర్శించవద్దు,నినాదాలు చేయొద్దు,వెల్ లోకి రావొద్దని గత బీఆర్ఎస్ ప్రభుత్వమే నిబంధనలు తీసుకొచ్చిందని,ఈ నిబంధనలతోనే గతంలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని,సంపత్ ని సస్పెండ్ చేశారని తెలిపారు.ఇవే నిబంధనలు అమలు చేస్తూ స్పీకర్ ని అవమానపరుస్తూ,సభ నియమాలు ఉల్లంఘించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# అమిత్ షా పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయాలి

**ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి**

**అంబేద్కర్‌కే కాదు దేశానికే అవమానమే**

**కాటేదాన్‌లో కేవీపీఎస్, సీఐటీయూ భారీ నిరసన, అమిత్‌షా దిష్టిబొమ్మ దగ్ధం**




**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా చేసిన అవమయానకరమైన వాఖ్యలపై ఆయన పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, అతడిపై ఎస్సీ, ఎస్టీ, కేసు నమోదు చేయాలని సీఐటీయూ, కేవీపీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. కాటేదాన్ చౌరస్తాలో బీసీడబ్ల్యు జిల్లా అధ్యక్షుడు జి.ఎం.కురుమయ్య అధ్యక్షతన నిరసన కార్యక్రమాన్ని చేపట్టి అమిత్‌షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం.చంద్రమోహన్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అమిత్‌షా అహంకారపూరితమైన, తిరస్కార స్వరంతో మాట్లాడుతున్నారన్నారు. భారతదేశ లౌకిక, ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పిపైన చూపిన అగౌరవాన్ని, అపహాస్యం చేయడానికి ప్రయత్నించారని విమర్శించారు. ఈ అవమానకరమైన వాఖ్యలకు బాధ్యత వహిస్తూ హెూంమంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ వాఖ్యలు కేవలం డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పైన చేసినవి మాత్రమే కాదని, సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాధి మంది అణగారిన వ్యక్తులకు జరిగిన అవమానమన్నారు. భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వాఖ్యలు చేశారన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ హింధూత్వ శక్తులచే నిరనంతరం దాడికి గురవుతున్న భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన నిశ్చయాత్మక చర్యల నిబంధనల పరిరక్షణ కోసం పోరాడటానికి లక్షలాధి మందిని ప్రేరేపించాలని తెలిపారు. భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని రుదేదందుకు ఈ శక్తులు అవిశ్రాంతంగా పని చేస్తున్నాయని తెలిపారు. అమిత్‌షా, బీజేపీ పార్టీ వారు ఆలోచనలు కులతత్వంతో ఉన్నాయని, రాజ్యాంగం పట్ల నిజమైన గైరవం లేదని ఇది మరోసారి రుజువైందన్నారు. ఎన్నికల సమయంలోనే కాకుండా ఆర్ఎస్ఎస్, బీజేపీ తరచుగా వ్యక్తం చేసే అసహనం, భారతదేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం డాక్టర్ అంబేద్కర్ పోరాడి నడిపిన ఉద్యమాలు, ఆదర్శాల పట్ల వారి లోతైన ద్వేషాన్ని వెల్లడిస్తుందన్నారు. అమిత్‌షా క్షమాపణలు చెప్పే వరకు అన్ని సామాజిక ప్రజాసంఘాలతో కలిసి నిరసన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు స్వామి, వెంకటయ్య, తిరుమల్, బీసీడబ్ల్యు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



## బాబుల్‌రెడ్డినగర్‌లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే

**గండిపేట్(క్రైం మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బాబుల్‌రెడ్డినగర్‌లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ వేగవంతంగా జరుగుతుంది. రాజేంద్రనగర్ ఏఎంసీ జయప్రకాష్, టాక్స్ ఇన్‌స్పెక్టర్ షబ్బీర్, బిల్ కలెక్టర్ సి.మధు, రమేష్, ఓంప్రకాష్, మామిడి శెట్టి శ్రీనివాస్ లు బాబుల్‌రెడ్డినగర్‌లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి పూర్తి వివరాలను తీసుకోని నమోదు చేసుకున్నారు.

## రుద్రాక్ష సీతారాములు జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైకిళ్ల అందజేత

**కార్పొరేటర్ సంతోషిరాజిరెడ్డి చేతుల మీదుగా పంపిణి**



**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి ఉండాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ సంతోషిరాజిరెడ్డి అన్నారు. హైదర్షాకోట్ ప్రాంతానికి చెందిన రుద్రాశ్రీ పుల్లమ్మ తన భర్త రుద్రాక్ష సీతారాములు జ్ఞాపకార్థం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 25 మంది విద్యార్థులకు సైకిల్స్‌ను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన కార్పొరేటర్ సంతోషిరాజిరెడ్డి మాట్లాడుతూ 8,9,10వ తరగతిలో చదువుతున్న విద్యార్తులు చాలా దూరం నుంచి నడుచుకుంటూ పాఠశాలకు వస్తున్నారన్నారు. అలాంటి వారిని గుర్తించి 25 మందికి సైకిల్స్ బహుమతిగా అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు టింకురెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి

**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు కుమారి అబ్దెశీసదాలక్ష్మి**




**గండిపేట్(క్రైం మిర్రర్):** కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా వెంటనే క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు కుమారి అబ్దెశీసదాలక్ష్మి అన్నారు. రాజేంద్రనగర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పిలుపు మేరకు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వాఖ్యలు చేసిన కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు రుక్సానా, ఫర్జన, లక్ష్మి, సత్యమ్మ, బాలమణి, కోశ తదితరులు పాల్గొన్నారు.



## భర్త చేతిలో భార్య హతం

**అనుమానంతో భార్యను చంపిన కిరాతక భర్త**

**గండిపేట్(క్రైం మిర్రర్):** అనుమానంతో ఓ వ్యక్తి కట్టుకున్న భార్యను అతి కిరాతకంగా హత్య చేసిన సంఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోకాపేట్ ప్రాంతానికి చెందిన ముత్యాలు, సునీత భార్యభర్తలు. ముత్యాలుకు గతంలోనే వివాహం కాగా ఇతడి చేష్టలు నచ్చని మొదటి భార్య వదిలిపెట్టి వెళ్లిపోయింది. అనంతరం సునీతను వివాహం చేసుకున్నాడు. వీరికి ముగ్గురు సంతానం. పెళ్లైన కొన్ని రోజులు ఇద్దరు బాగానే ఉన్నప్పటికి అనంతరం ముత్యాలుకు భార్యపై అనుమానం పెనుభూతంగా పెరిగిపోయింది. భార్యపై అనుమానం, డబ్బులు కావాలంటూ తరచు వేధించేవాడు. ఈ క్రమంలో తరచు వీరి ఇద్దరి మధ్య గోడవలు జరుగుతుండేవి. శుక్రవారం సైతం వీరి మధ్య గోడవ జరిగింది. కోపోద్రోక్తుడు అయిన ముత్యాలు సునీత గొంతు నులిమి హత్యచేశారు. ఇంట్లో భార్యను చంపి బయటి నుంచి తలుపులు వేసి నా భార్యను చంపానంటూ కాలనీ వాసులకు చెబుతూ నార్సింగి పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయాడు. గత నాలుగు నెలల క్రితం సునీతను మానసికంగా వేధించిన సంఘటనలు అనేకం ఉన్నాయని పోలీసుల విచారణ వెల్లడైంది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోని క్లూస్ టీమ్‌ను రప్పించి ఆధారాలను సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. నిందితుడిని అదుపులోకి తీసుకోని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం

**రూ. 5 లక్షల ఆస్తి నష్టం**





**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** మిర్యాలగూడ పట్టణంలోని గాంధీనగర్‌లో శుక్రవారం షార్ట్ సర్క్యూట్ కారణంగా భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో దాసరి సతీష్, స్వప్న దంపతుల నివాసం పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లోని అన్ని వస్తువులు, వంట సామాన్లు, బీరువా, వాషింగ్ మెషిన్, రూ. లక్ష నగదు, 3 తులాల బంగారం, 20 తులాల వెండి ఆభరణాలు మంటల్లో కాలిపోయాయి సుమారు రూ. 5 లక్షల ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితులు విలపించారు. ప్రమాదానికి గురైన ఇంటిని డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, కౌన్సిలర్లు దేశిడి శేఖర్రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకుడు రామకృష్ణ (ఆర్కే) సందర్శించి బాధితులను పరామర్శించారు.

## గంధంగూడలో కేంద్ర హెూంమంత్రి అమిత్‌షాకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకుల నిరసన కార్యక్రమం.

**గండిపేట్(క్రైం మిర్రర్):** బీజేపీ కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అణుచిత వాఖ్యలు చేయడం హేయమైన చర్య అని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అ్యధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి అన్నారు. హైదర్షాకోట్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్రమంత్రి అమిత్‌షాకు వ్యతిరేకంగా నినాదాలు చేసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. వెంటనే ప్రజానికానికి అమిత్‌షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఉపాధ్యక్షుడు నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్‌కుమార్, మేడ సుధాకర్, కట్ట విష్ణు, శ్రీనివాస్‌ముదిరాజ్, లక్ష్మణ్, తలారి రమేష్, రాఘవరెడ్డి, సుధాకర్, రాజుముదిరాజ్, శాంతికుమార్, సత్తిముదిరాజ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక కిడ్నాప్, రేప్, హత్యాయత్నం కేసులో ఇద్దరికి జీవిత ఖైదు....



**గండిపేట్(క్రైం మిర్రర్):** మైనర్ బాలికను కిడ్నాప్, రేప్ చేసి హత్యాయత్నం చేసిన కేసులో ఇద్దరు నేరస్తులకు కోర్టు జీవిత ఖైదు విధించింది. వివరాల ప్రకారం ఆరాంఘర్ ఏరియాలో ఒక మైనర్ బాలికను షేక్ జాఫర్, షేక్ నయీమ్‌లు కిడ్నాప్ చేశారు. అనంతరం ఆ బాలికను రేప్ చేసి హత్య చేసేందుకు యత్నించారు. అప్పటి రాజేంద్రనగర్ పోలీసులు ప్రస్తుతం అత్తాపూర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసులో ఎల్‌బీనగర్ కోర్టులో న్యాయమూర్తి పి.ఆంజనేయులు కేసు పూర్వాపరాలు పరిశీలించి నిందితులకు జీవితఖైదు, ఒక్కొక్కరికి రూ.16 వేల చోప్పున జరిమానా విధిస్తు తీర్పు ఇచ్చారు. ఈ నేర విచారణలో భాగమైన పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.వెంకటేశ్వరరెడ్డి, పరిశోధన అధికారి అశోక్ చక్రవర్తి, ఏసీపీ, కోర్టు డ్యూటీ ఆఫీసర్‌లను ఉన్నతాధికారులు అభినందించారు.

## తీరు మార్చుకుంటరా- తీసి వేయమంటరా

**ఆసుపత్రి నిర్వహణ తీరుపై కలెక్టర్ ఆగ్రహం..**

**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 20 (క్రైమ్ మిర్రర్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని రామవరం మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో అధికారులు తీరు మార్చుకోకపోతే అందరిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ జితేష్ వి పాటిల్



అన్నారు. శుక్రవారం ఆయన హాస్పిటల్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. టీ హబ్ కు పంపాల్సిన టెస్ట్ శాంపిల్స్ ను పంపకుండా పేషెంట్ లను బయట టెస్ట్ లకు పంపుతున్నారని, మందులు బయట కొనుగోలు చెపిస్తున్నారని పేషెంట్ లు కలెక్టర్ కు పిర్యాదు చేసారు. ఎక్స్ రే మెషీన్ ,హెల్ప్ లైన్ నెంబర్ పనిచేయకపోవడం పట్ల హాస్పిటల్ సిబ్బంది పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల్లోగా ఆసుపత్రి తీరు మారకపోతే కింద స్థాయి నుండి అందరిపై చర్యలు ఉంటాయని తెలిపారు. సెంట్రల్ డ్రగ్ స్టార్ లో మందులు ఉండగా బయట మందులు ఎందుకు పంపుతున్నారని ప్రశ్నించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ రాధా మోహన్ హైదరాబాద్ లో ఉంటున్నట్లు తెలియడంతో ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్ధతులు మార్చుకోకపోతే ఆసుపత్రి కంట్రోల్ కు, మీపై పర్యవేక్షణకు మరో అధికారిని వేయాల్సి ఉంటుందని మొత్తం కంట్రోల్ తీసుకుంటామని హెచ్చరించారు. ఏ అవకాశం లేకనే పేద ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని, వారిని టెస్టులు, మందులకు బయటకు పంపిస్తే ఎలా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ భాస్కర్ నాయక్, డిసిహెచ్ఎస్ రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 21-12-2024 7

# గణితంపై దృష్టి పెట్టి బాలమేధావులుగా ఎదగాలి...!

### చించల్ పేట్ హైస్కూల్లో ఘనంగా గణిత దినోత్సవం...!

### నిజ జీవితంలో గణితంలో భాగం..!

### మండల విద్యాధికారి అబ్దుల్ రెహమాన్



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** గణిత శాస్త్ర ప్రతిభను ప్రపంచానికి తెలియజేసిన గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ అని ఎంఈఓ అబ్దుల్ రెహమాన్ కొనియాడారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా ఆ బాబు పేట మండలం చించల్ పేట్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గణిత శాస్త్ర దినోత్సవం ప్రధానోపాధ్యాయులు పాండు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ అబ్దుల్ రెహమాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శ్రీనివాస రామానుజన్?ను స్ఫూర్తిగా తీసుకొని గణితంలో బాగా రాణించాలని అన్నారు. విద్యార్థి దశ నుంచే గణితంపై దృష్టి సారించి బాలమేధావులుగా ఎదగాలని విద్యార్థులకు తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు పాండు మాట్లాడుతూ ప్రాచీన కాలం నుండి నేటి నిజజీవితం వరకు గణితశాస్త్రం మానవ జీవితంలో ఒక భాగంగా మారిందని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన గణిత ప్రాజెక్టులను పరిశీలించి విద్యార్థులను అభినందించి ప్రశంస పత్రాలు అందించారు. పాఠశాలలో విద్యార్థులు గణిత గుర్తులు ం, -, , ఐ, రామానుజన్ నెంబర్ 1729 ఆకారం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## రాళ్ల కుప్పను ఢీకొన్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్

**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడు సమీపంలో నార్కట్ పల్లి -అద్దంకి హైవేపై గురువారం అర్ధరాత్రి 2:35 గంటల సమయంలో శుక్రవారం తెల్లవారుజామున అదుపు తప్పి రాళ్ల కుప్పను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న సంఘటనలో సుమారు 10 మంది గాయాలపాలయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒంగోలు నుంచి సుమారు 35 మంది ప్రయాణికులతో హైదరాబాద్ కు బయలుదేరిన వేమూరి కావేరి ట్రావెల్ ప్రైవేట్ బస్, అతివేగం, డ్రైవర్ నిద్ర మత్తులో బస్సు నడపడంతో నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ శివారులో బస్సు ప్రమాదానికి కారణమైందని ప్రయాణికులు పేర్కొన్నారు. బస్సులో ప్రయాణిస్తున్న 10 మందికి గాయాలు కాగా వారందరినీ స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స అనంతరం వారందరూ తమ ప్రాంతాలకు తరలి వెళ్లారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### పర్వేద గ్రామంలో ఎల్లమ్మ పోచమ్మ దేవాలయాల

## మొదటి వార్షికోత్సవ ఉత్సవాలు

### పర్వేద మాజీ సర్పంచ్ అనిత సురేందర్ గౌడ్



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్పల్లి మండలంలోని పర్వేద గ్రామంలో పోచమ్మ తల్లి ఎల్లమ్మ తల్లి దేవాలయాల ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు .ఎల్లమ్మ తల్లి కి పోచమ్మ తల్లికి మహిళలు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించారు శివశక్తుల పూనకాలు పోతురాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సర్పంచ్ అనిత సురేందర్ గౌడ్ హాజరయ్యారు . ఆయన మాట్లాడుతూ ఆ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ గ్రామ ప్రజల అందరి పైన ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ఎన్క తల రవీందర్ గౌడ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనిత సురేందర్ గౌడ్ ,మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ ఎల్లయ్య, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు

## ఇకపై..చేవెళ్ల ఆర్డీవో కార్యాలయంలో 'ప్రజావాణి'

### రండి..సమస్యలు తెలుపండి..

### రాజస్వ మండలాధికారి చంద్రకళ

**చేవెళ్ల (క్రైమ్ మిర్రర్):** రండి...ప్రజావాణిలో మీ సమస్యలను తెలుపండి పరిష్కరించేందుకు కృషి చేస్తామని చేవెళ్ల రాజస్వ మండలాధికారి చంద్రకళ సూచించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి సోమవారం చేవెళ్ల ఆర్డీవో కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఎల్లుండి (సోమవారం)ఉదయం 10-30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగే ప్రజావాణిలో ప్రజా వినతులు తదితర దరఖాస్తులను స్వీకరించి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.

## అభివృద్దే లక్ష్యంగా ముందడుగు వేస్తున్న కౌన్సిలర్ యాదగిరి రెడ్డి

### దేవేందర్ నగర్ కాలనీలో సిసి రోడ్ల పనులు ప్రారంభం

### ముఖ్య అతిగా విచ్చేసిన తుక్కుగూడ చైర్మెన్ బరిగేల హేమలత,రాజు గౌడ్

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్ ):** కాలనిలో అభివృద్దే లక్ష్యంగా ముందడుగు వేస్తూ ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పలు అభివృద్ధి పనుల్లో లీనమైన తుక్కుగూడ మున్సిపాలిటీ ఒకటోవ వార్డ్ కౌన్సిలర్ బోధ యాదగిరి రెడ్డి. శుక్రవారం దేవేందర్ నగర్ కాలనీలో సిసి రోడ్లు ప్రారంభించారు. సుమారుగా 20 లక్షల రూపాయలతో 12 రోడ్లకు సంబంధించిన మిగులు రోడ్లను పూర్తి చేయడంకోసం ఈ బడ్జెట్ ని కేటాయించారాని తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ బరిగెల హేమలత రాజు గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో అభివృద్ధి చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో 1వ. వార్డు కౌన్సిలర్ బోధ యాదగిరి రెడ్డి,కౌన్సిలర్ ఎరుకల శివకుమార్ గౌడ్,కాలనీ పెద్దలు,యువకులు, పాల్గొన్నారు.





## సింగపురంలో పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** తెలంగాణ రాష్ట్రంలోనే ప్రథమంగా మరకత కార్యసిద్ధి పంచముఖి ఆంజనేయ స్వామికి దేదీప్యమన పూజలు, రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండలం సింగాపురం గ్రామంలో అన్నదానా కార్యక్రమాలు అభిషేక పూజలు సింగపురం గ్రామంలో పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన జరిగి నేటికీ 41 రోజు ఆయిన సందర్భాన్ని పురస్కరించుకొని సింగాపురం గ్రామంలో ప్రత్యేక పూజలు పంచామృత అభిషేకాలు సుగంధ పరిమళాల అభిషేకాలతో పాటు అన్నదానాలు పారాయణాలు జరిప్తమానంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగాయి బహుశా తెలంగాణ రాష్ట్రంలోనే పంచముఖ మరకత ఆంజనేయస్వామి విగ్రహం అనేది రంగారెడ్డి డిస్ట్రిక్ట్ శంకర్పల్లి మండలము సింగపూర్ గ్రామంలోనే ఉండడం విశేషం ఈ అందమైన ఆంజనేయస్వామి విగ్రహాన్ని చూసేందుకు భక్తులు తరలివస్తున్నారు. అనారోగ్యాలు ఉన్నవాళ్లు ఏదన్న ఆటంకాలు ఉన్నవాళ్లు పనులు కాని వాళ్ళు ఈ మరకత పంచముఖ ఆంజనేయస్వామి దర్శనం చేసుకొని ప్రసాదం స్వీకరిస్తే శుభాలు జరుగుతాయి ఇక్కడ పండితులు సూచిస్తున్నారు పూర్తిగా రాతి శిలలతో నిర్మితమైన ఈ ఆలయం ప్రధాన ఆకర్షణ పూర్వకాలంనాటి వైభవాన్ని గుర్తు తెస్తుందని చూపరులు ప్రశంసిస్తున్నారు.

## కొన ఊపిరితో ఉన్న తల్లి బిడ్డలకు ఊపిరి పోసిన భద్రాచలం ప్రభుత్వ వైద్యులు






**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 20 (క్రైమ్ మిర్రర్ ):** ప్రసవ వేదనలో భద్రాచలం ఆసుపత్రికి ప్రసవం కోసం వచ్చి మూర్ఛకి లోనై, అపస్మారక స్థితిలో కొన ఊపిరితో బిడ్డకు జన్మనిచ్చి సుమారు వారం పాటు వెంటిలేటర్ పై ఉన్న తల్లికి, అపస్మారక స్థితిలో పుట్టిన బిడ్డకి ఊపిరి అందించిన భద్రాచలం వైద్యులు మరియు వైద్య సిబ్బందికి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అభినందనలు తెలిపారు. తల్లి బిడ్డల ఆరోగ్యం కోసం వైద్య సిబ్బంది చూపించిన శ్రద్ధ పట్ల హర్షం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే చర్ల మండలం రాళ్లపురం గ్రామానికి చెందిన 39 ఏళ్ల కుంజం ముయ్యమ్మ, ఈనెల 11 వ తారీఖున ప్రసవం కోసం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. ఆమెకి తరచుగా తొమ్మిది మార్లు మూర్ఛ రాగా, అధిక రక్తపోటుతో అపస్మారక స్థితికి చేరుకుంది. ఈ పరిస్థితుల్లో మందులకు కూడా మూర్ఛ తగ్గకపోవటంతో తల్లిని సంరక్షించుటలో భాగంగా వైద్యులు ఆపరేషన్ చేసి బిడ్డను డెలివరీ చేశారు. పుట్టిన బిడ్డ కూడా విగత జీవిగా పుట్టగా, భద్రాచలం వైద్యులు శ్రమించి ఆ బిడ్డకు ప్రాణం పోశారు. అపస్మారక స్థితిలో ఉన్న తల్లిని సైతం వెంటిలేటర్ పై ఉంచి వారం పాటు చికిత్స అందించారు. ఈనెల 19వ తారీఖున ఐసీయూ నుండి తల్లి బిడ్డలను క్షేమంగా డిస్చార్జ్ చేశారు. ఈ క్రమంలో ఎంతో శ్రమించి తల్లిని బిడ్డని కాపాడి ఊపిరి పోసిన ప్రసూతి వైద్యులైన డాక్టర్ ప్రమీల, డాక్టర్ సాత్విక మరియు మత్తువైద్యులైన డాక్టర్ నిఖిత మరియు పిల్లల వైద్యులైన డాక్టర్ మౌనిక, డాక్టర్ విజయ రావులను మరియు ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రామకృష్ణ లను జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ మరియు డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు అభినందించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో ఏజెన్సీ ప్రాంతంలో మరింత మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని జిల్లా కలెక్టర్ వైద్యులను సూచించారు.

ఆసుపత్రుల రోగుల చికిత్స దృష్ట్యా ఎటువంటి అవసరాలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సత్వరమే సమీక్షించి ఆ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## అగ్నిప్రమాద బాధితులకు సబ్ కలెక్టర్ ఆపన్న హస్తం

### బాధితులకు రూ.25,000 ఆర్థిక సాయం అందజేత



**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** మిర్యాలగూడ పట్టణంలోని గాంధీనగర్ లో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా దాసరి స్వప్న, సతీష్ దంపతుల గృహం పూర్తిగా దగ్ధమైంది. ఈ సంఘటన వారిని తీవ్రంగా కృంగదీసింది. సమాచారం అందుకున్న మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ అమిత్ మానవతా దృక్పథంతో స్పందించారు. బాధితులను వ్యక్తిగతంగా పరామర్శించిన ఆయన, తమవంతు బాధ్యతగా రూ. 25,000 ఆర్థిక సహాయం అందజేశారు.

## అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మను సిపిఎం పార్టీ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ మాట్లాడిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు భారత సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొజ్జ శ్రీనివాస్ బత్తుల తిరుమలేష్ పోలేపాక శ్రీనివాస్ బానాల విజయ్. లక్ష్మణ్. లింగయ్య. మహేష్ సౌనయ్య. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# హైబ్రిడ్ మోడల్‌లోనే..

## చాంపియన్స్ ట్రోఫీపై సందిగ్ధతకు తెర
## తటస్థ వేదికపై ఆడనున్న భారత్
## 2028 వరకు ఇదే ఫార్ములా కొనసాగింపు

దుబాయ్: ప్రతిష్ఠాత్మక చాంపియన్స్ ట్రోఫీ నిర్వహణపై ఎట్టకేలకు సందిగ్ధత వీడింది. గత కొన్ని రోజులుగా సాగుతున్న చర్చలకు ఫుల్‌స్టాప్ పడింది. భద్రతా కారణాల రీత్యా తాము పాకిస్థాన్‌లో పర్యటించలేమన్న భారత్ ప్రతిపాదనకు మొగ్గుచూపిన ఐసీసీ..తటస్థ వేదికపై మ్యాచ్‌లు నిర్వహించేందుకు హైబ్రిడ్ మోడల్‌కు ఓకే చెప్పింది. చివరి వరకు హైబ్రిడ్ విధానానికి ససేమిరా అన్న పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) దిగొచ్చి ఐసీసీ ప్రతిపాదనకు అంగీకరించాల్సి వచ్చింది.దీంతో వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరిగే చాంపియన్స్ ట్రోఫీకి ఆతిథ్య హోదాలో పాక్‌తో పాటు యూఏఈలో భారత్ మ్యాచ్‌లు జరుగనున్నాయి. ఈ మేరకు ఐసీసీ, పీసీబీ ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు సఫలీకృతమయ్యాయి. అయితే ఓవైపు హైబ్రిడ్ మోడల్‌కు ఓకే చెప్పిన పీసీబీ..2024 నుంచి 2027 వరకు జరిగే టోర్నీల్లో తాము కూడా భారత్‌లో పర్యటించమంటూ స్పష్టం చేయడంతో తటస్థ వేదికలపై నిర్వహణకు బీసీసీఐ ఒప్పుకుంది. దీంతో వచ్చే ఏడాది భారత్‌లో జరిగే మహిళల వన్డే ప్రపంచకప్‌తో పాటు 2026లో జరిగే టీ20 వరల్డ్‌కప్ కోసం పాక్ జట్టు భారత్‌లో కాకుండా వేరే దేశంలో మ్యాచ్‌లు ఆడుతుంది. 2028లో పాకిస్థాన్‌లో జరిగే మహిళల టీ20 ప్రపంచకప్ వరకు ఈ ఒప్పందాన్ని కొనసాగించనున్నారు. బార్క్‌లే స్థానంలో కొత్తగా చైర్మన్ బాధ్యతలు అందుకున్న జై షా నేతృత్వంలో చాంపియన్స్ ట్రోఫీ నిర్వహణకు ఎలాంటి ఆటంకం లేకుండా ఒప్పందం జరుగడం విశేషం. టోర్నీకి సంబంధించిన పూర్తి షెడ్యూల్ త్వరలో విడుదల చేస్తామని ఐసీసీ పేర్కొంది.





## లండన్‌లో స్థిరపడనున్న విరాట్ కోహ్లి..

న్యూఢిల్లీ: ఇండియన్ క్రికెట్ ప్లేయర్ విరాట్ కోహ్లి లండన్‌లో స్థిరపడనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఇటీవల కాలంలో ఎక్కువ సమయం కోహ్లి లండన్‌లోనే గడిపాడు. ఇండియా నుంచి అతను తన బేస్‌ను త్వరలో మార్చనున్నట్లు చిన్ననాటి కోచ్ రాజ్‌కుమార్ శర్మ తెలిపారు. భార్య అనుష్కా శర్మ, పిల్లలతో కలిసి అతను లండన్ సెటిలవ్వలనుకుంటున్నాడు. అనుష్కా రెండో సారి ప్రెగ్నెంట్ అయిన తర్వాత ఆమె కోసం కోహ్లి అప్పటి నుంచి అక్కడే ఉంటున్నాడు.విరాట్, అనుష్కా దంపతులకు లండన్‌లో ప్రాపర్టీ ఉన్నది. అక్కడే వాళ్లు ఎక్కువగా కాలం గడుపుతున్నారు. అకాయ్ పుట్టిన తర్వాత సమయాన్ని గడిపేస్తున్నారు. అయితే పర్మనెంట్‌గా లండన్‌కు వెళ్లిపోవాలన్న ఆలోచనలో కోహ్లి ఉన్నట్లు తెలుస్తోంది. భార్యా, పిల్లలతో కలిసి అతను లండన్‌కు వెళ్లే ఆలోచనలో ఉన్నాడని రాజ్‌కుమార్ తెలిపారు.త్వరలోనే అతను ఇండియాను వదిలి వెళ్లనున్నట్లు చెప్పాడు.36 ఏళ్ల కోహ్లి ఇప్పటికే టీ20 మ్యాచ్‌లకు గుడ్‌బై చెప్పేశాడు. అయితే టెస్టులు, వన్డేలకు ఇంకెంత కాలం అతను ఆడుతాడన్న అంశాన్ని చెప్పలేమన్నారు.

## తిరుగులేని అర్జెంటీనా




జ్యూరిక్: ప్రపంచ ఫుట్‌బాల్ సమాఖ్య (ఫిఫా) పురుషుల టీమ్ ర్యాంకింగ్స్‌లో విశ్వవిజేత అర్జెంటీనా జట్టు వరుసగా రెండో ఏడాదిని నంబర్‌వన్ ర్యాంక్‌తో ముగించింది. గురువారం విడుదల చేసిన తాజా ర్యాంకింగ్స్‌లో మెస్సీ నాయకత్వంలోని అర్జెంటీనా జట్టు 1867.25 పాయింట్లతో టాప్ ర్యాంక్‌లోనే కొనసాగుతోంది. ఈ ఏడాది అర్జెంటీనా జట్టు కోపా అమెరికా కప్ టైటిల్ సాధించింది.ఇక ర్యాంకింగ్స్‌లో ఫ్రాన్స్ రెండో స్థానంలో, స్పెయిన్ మూడో స్థానంలో ఉన్నాయి. గత నవంబర్‌లో విడుదల చేసిన ర్యాంకింగ్స్ నుంచి ఇప్పటి వరకు అంతర్జాతీయ స్థాయిలో తక్కువ మ్యాచ్‌లు జరగడంతో ర్యాంకింగ్స్‌లో పెద్దగా మార్పులు లేవు.ఇందులో ఇంగ్లండ్, బ్రెజిల్, పోర్చుగల్, నెదర్లాండ్స్, బెల్జియం, ఇటలీ, జర్మనీ వరుసగా నాలుగు నుంచి 10వ ర్యాంక్ వరకు కొనసాగుతున్నాయి. ఈ ఏడాది అన్ని జట్లకంటే ఎక్కువ మ్యాచ్‌లు ఆడిన అంగోలా జట్టు 32 స్థానాలు ఎగబాకి 85వ ర్యాంక్‌లో నిలిచింది. భారత జట్టు ఒక స్థానం మెరుగుపర్చుకొని 126వ ర్యాంక్‌లో ఉంది. తదుపరి ర్యాంకింగ్స్‌ను వచ్చే ఏడాది ఏప్రిల్‌లో విడుదల చేస్తారు.




## చరిత్ర సృష్టించిన పాకిస్తాన్.. ప్రపంచంలోనే తొలి జట్టుగా

వన్డే క్రికెట్‌లో పాకిస్తాన్ క్రికెట్ జట్టు తమ జోరును కొనసాగిస్తోంది. గత నెలలో ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌ను సొంతం చేసుకున్న పాకిస్తాన్.. ఇప్పుడు సౌతాఫ్రికా గడ్డపై అదే ఫలితాన్ని పునరావృతం చేసింది. గురువారం కేప్‌టౌన్ వేదికగా జరిగిన రెండో వన్డేలో దక్షిణాఫ్రికాపై 81 పరుగుల తేడాతో పాక్ ఘన విజయం సాధించింది.తద్వారా మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలూండగానే 2-0 తేడాతో రిజ్వాన్ సేన సొంతం చేసుకుంది. ఈ క్రమంలో పాకిస్తాన్ ఓ వరల్డ్ రికార్డును తమ పేరిట లిఖించుకుంది. 21వ శతాబ్దంలో సౌతాఫ్రికా గడ్డపై వరుసగా మూడు వన్డేల సిరీస్‌ను గెలుచుకున్న తొలి జట్టుగా పాక్ చరిత్ర సృష్టించింది.దక్షిణాఫ్రికాలో పాక్‌కు ఇది వరుసగా మూడో వన్డే సిరీస్ విజయం. ఇంతకుముందు 2013, 2021లో పాక్ వన్డే సిరీస్‌లను పాక్ సొంతం చేసుకుంది. మళ్లీ ఇప్పుడు మూడేళ్ల తర్వాత దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లిన మెన్ ఇన్? గ్రీన్.. మరో వన్డే సిరీస్‌ను తమ ఖాతాలో వేసుకుంది. ఓవరాల్‌గా 7 సార్లు దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లిన పాక్ జట్టు.. మూడు సార్లు వన్డే సిరీస్‌ను కైవసం చేసుకుంది. పాక్ తర్వాత ఆస్ట్రేలియా 10 పర్యటనల్లో మూడు సార్లు సఫారీ గడ్డపై వన్డే సిరీస్ కైవసం చేసుకుంది. కానీ ఆసీస్ మాత్రం వరుసగా సిరీస్ విజయాలు సాధించలేకపోయింది. ఇకు ఇరు జట్ల మధ్య ఆఖరి వన్డే డిసెంబర్ 22న జోహన్స్‌బర్గ్ వేదికగా జరగనుంది.

## మహ్మద్ షమీకి విశ్రాంతి.. టీమిండియా రీ ఎంట్రీ అప్పుడే!



టీమిండియా పేసర్ మహ్మద్ షమీ మరికొన్నాళ్ల పాటు విశ్రాంతి తీసుకోనున్నాడు. ఈ క్రమంలో విజయ్ హజారే ట్రోఫీ 2024-25 సీజన్‌లో తొలి మ్యాచ్‌కు ఈ బెంగాల్ బౌలర్ దూరం కానున్నాడు. బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ ఈ విషయాన్ని ధ్రువీకరించింది. వన్డే వరల్డ్‌కప్-2023 తర్వాత చీలమండ గాయానికి శస్త్ర చికిత్స చేయించుకున్న షమీ.. దాదాపు ఏడాది తర్వాత రీఎంట్రీ ఇచ్చాడు.

**మోకాలు ఉబ్బిపోయింది!**

ఇటీవల జరిగిన దేశవాళీ టీ20 టోర్నమెంట్ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో బెంగాల్ తరఫున షమీ బరిలోకి దిగాడు. ఈ టోర్నీలో మొత్తం తొమ్మిది మ్యాచ్‌లు ఆడిన ఈ రైటార్మ్ పేసర్ పదకొండు వికెట్లు తీశాడు. అయితే, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ సందర్భంగా షమీ మరోసారి గాయపడినట్లు సమాచారం. అతడి మోకాలు ఉబ్బిపోయినట్లు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ వెల్లడించాడు. అందుకే షమీని హడావుడిగా తిరిగి జట్టులోకి చేర్చుకునే పరిస్థితి లేదని.. ఆస్ట్రేలియా పర్యటనకు అతడు మొత్తంగా దూరమయ్యాడనే సంకేతాలు ఇచ్చాడు. అందుకు తగ్గట్లుగానే దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీ తాజా ఎడిషన్‌కు ప్రకటించిన బెంగాల్ జట్టులో షమీ పేరు కనిపించింది.

**విశ్రాంతినిచ్చాం**

ఇక డిసెంబరు 21 నుంచి మొదలుకానున్న ఈ టోర్నీలో బెంగాల్ తొలుత ఢిల్లీ జట్టుతో తలపడనుంది. హైదరాబాద్‌లోని ఉప్పల్ మైదానంలో జరుగనున్న ఈ మ్యాచ్‌కు షమీ దూరంగా ఉండనున్నాడు. "విజయ్ హజారే ట్రోఫీలో మా తొలి మ్యాచ్‌కు షమీ అందుబాటులో ఉండడు. ఈ టీమిండియా వెటరన్ బౌలర్‌కు విశ్రాంతినిచ్చాం" అని బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ పేర్కొంది.ఈ పరిణామాల నేపథ్యంలో షమీ ఆస్ట్రేలియా పర్యటనకు పూర్తిగా దూరమైనట్లు తెలుస్తోంది. టెస్టు క్రికెట్ ఆడేందుకు అతడు ఫిట్ లేని కారణంగా.. టీమిండియా మేనేజ్‌మెంట్ మరికొన్నాళ్లపాటు అతడిని పక్కన పెట్టనుందట.ఇక వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 జరుగనున్న విషయం తెలిసిందే. అయితే, అంతకంటే ముందు టీమిండియా ఇంగ్లండ్‌తో పరిమిత ఓవర్ల సిరీస్ ఆడుతుంది. అప్పుడే షమీ.. భారత జట్టులో పునరాగమనం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

# తేమశాతంలో తేడా వస్తే చర్యలు తప్పవు

## తేమశాతంలో తేడా వస్తే చర్యలు తప్పవు



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** తేమశాతంలో సేవాకేంద్రం వద్ద ఎంత రీడింగ్ వస్తే మిల్లు వద్ద కూడా అంతే రీడింగ్ రావాలని.. కానీ దానిలో మార్పు ఉంటే చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. కృష్ణా జిల్లా గంగూరులో రైతు సేవాకేంద్రాన్ని సీఎం చంద్రబాబు, మంత్రులు నాదెండ్ల మనోహర్, కొల్లు రవీంద్ర శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సేవ కేంద్రంలో ఓ రైతుతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. రైతు నుంచి ధాన్యం ఎలా సేకరిస్తారో సీఎంకు సేవాకేంద్రం సిబ్బంది చూపించారు. ధాన్యం తాను ఎలా అమ్ముతున్నది సీఎం చంద్రబాబుకు రైతు ఆకునూరి సాంబశివరావు వివరించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది పంట చాలా బాగా పండిందని రైతు వెల్లడించారు. మిషన్ కోత వల్ల రూ. 5, 6 వేలు ఎకరానికి ఈ ఏడాది కలిసి వచ్చిందని రైతు తెలిపారు. దీనికి దిగుబడి పెరగడం కూడా కారణమని రైతు సాంబశివరావు తెలిపారు. గడ్డిని బయోఫ్యూయల్ ప్లాంట్ వాళ్లు తీసుకుంటే మరో రూ.5వేలు వరకూ వస్తుందని రైతు తెలిపారు. గతంలో మనుషులు కోస్తే ఎకరానికి రూ. 6వేలు కోతకు, మరో రూ. 6వేలు కుప్ప వేయడానికి అయ్యేదని రైతు తెలిపారు. తొలకానికి మరో రూ. 3 వేలు ఖర్చు అయ్యేదని అన్నారు. ఈ లెక్కన అన్ని కలుపుకుని మనుషుల ద్వారా వ్యవసాయం చేస్తే రూ. 25వేలు దాకా ఖర్చు వచ్చేదని చెప్పారు. ధాన్యం డబ్బుల్లో కోత లేదు.. డబ్బులు కరెక్టుగానే వస్తున్నాయని చెప్పారు. ఇప్పుడు ఉన్న వ్యవస్థ బాగానే పనిచేస్తోందని అన్నారు. కోత మిషన్లు బయటనుంచి వస్తున్నాయని వివరించారు. ప్రోక్యూర్మెంట్‌కు షెడ్యూలింగ్ మొత్తం ఒకటిగా లేదా... వేర్వేరుగా పంట కోత కోస్తే పార్ట్ షెడ్యూలింగ్ ఇస్తామని సీఎం చంద్రబాబుకు సేవాకేంద్రం సిబ్బంది వివరించారు. రైతుకు దిగుబడి ఎంత వస్తుందో కూడా నమోదు కావాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఎవరి దగ్గరైనా బాగా పంట పండితే సాగు పద్ధతులు ఏంటో తెలుసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. వరి పంట వేసే రకం తినగలిగేది అయి ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. టెక్నాలజీని ఉపయోగించుకొని ఏ గ్రామంలో ఎంత ప్రోడెక్టివిటీ వచ్చిందో చెప్పాలని అన్నారు. ధాన్యం తేమశాతాన్ని ఎలా గణిస్తారో స్వయంగా సీఎం చంద్రబాబు పరిశీలించారు. సీజన్ ముందు అన్ని మిషన్లను తేమ విషయంలో క్యాలిబ్రేట్ చేస్తామని అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు.

# ఇంకా సీఎం సీఎం అంటున్నారు..

(మొదటి పేజీ తరువాయి)

కనీసం రోడ్డు కూడా కనిపించనంతగా నా మీద పడిపోయారు. మీకందరికీ దణ్ణం పెడతాను... రోడ్డు చూడనివ్వండి నన్ను అని చెప్పాల్సి వచ్చింది. ఓజీ ఓజీ ఓజీ అంటూ అరుస్తున్నారు... లేకపోతే, ఇంతకుముందు సీఎం సీఎం అనేవాళ్లు... అదింకా పోలేదు... నేను డిప్యూటీ సీఎం అయినా గానీ వాళ్లకు ఆనందం కలగడంలేదు. అందరికీ నేను చెప్పేది ఒక్కటే... నేను వచ్చినప్పుడు అందరూ నన్ను చుట్టుముడితే పనులు జరగవు. నన్ను పనిచేయనివ్వండి. ఉత్తరాంధ్ర... ప్రజలకు తెలుగు వాడుక భాష నేర్పించిన నేల ఇది, తిరుగుబాటు నేర్పించిన నేల ఇది, ఎవరైనా దోపిడీ చేస్తుంటే ఎదురు తిరిగే నేల ఇది. కానీ ఇవాళ మీరు సినిమాల మోజులో పడి... ఓజీ ఓజీ అని పోస్టర్లు పెట్టి, జేజేలు కొడితే జీవితంలో ముందుకు వెళ్లలేరు. మాట్లాడితే చాలు... అన్నా మీసం తిప్పు, మీసం తిప్పు అంటారు. నేను మీసం తిప్పితే రోడ్ల నిర్మాణం జరుగుతుందా? నేను ఛాతీ గుద్దుకుంటే రోడ్లు పడతాయా?... నేను వెళ్లి ప్రధానమంత్రి గారికి దణ్ణం పెట్టి, సమస్యను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళితే రోడ్లు పడతాయి. అందుకే, మీసాలు తిప్పడాలు, ఛాతీలు కొట్టుకోవడాలు నాకు చేతకావు... నాకు పనిచేయడమే తెలుసు" అంటూ పవన్ కల్యాణ్ అభిమానులకు హితోపదేశం చేశారు. గిరిజన గ్రామంలోని పరిస్థితులు చూసి పవన్ కల్యాణ్ చలించిపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాగుజోల గ్రామం నుంచి సిరివర వరకు రూ.9.50 కోట్లతో 9 కిలోమీటర్ల మేర తారు రోడ్డుగా మార్చుతున్నామని తెలిపారు. గతంలో తాను పోరాట యాత్రలో భాగంగా పాడేరు, అరకు వంటి గిరిజన ప్రాంతాల్లో పర్యటించినప్పుడు ప్రధానంగా మూడు సమస్యలను గుర్తించానని... అవి రోడ్లు, తాగునీరు, యువతకు ఉపాధి అని వివరించారు. ఇక్కడికి రావాలని, ఇక్కడ రోడ్లు వేయాలని ఇప్పటిదాకా ఎవరూ ఆలోచించలేదని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు.

# సరదాగా విద్యార్థులతో కాసేపు...

## కాలేజీ డేస్.. వ్యక్తిగత విషయాలు పంచుకున్న నారా భువనేశ్వరి

### విద్యార్థుల ముఖాముఖిలో నారా భువనేశ్వరి



**కుప్పం,(క్రైమ్ మిర్రర్):** ఏపీ సీఎం చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి విద్యార్థులతో ముఖాముఖి సందర్భంగా ఇచ్చిన సమాధానాలలో కాసేపు సరదాగా, కాసేపు సీరియస్‌గా, ఇంకాసేపు గంభీరంగా ఆమె చాలా అంశాలు ప్రస్తావించారు. మిమ్మల్ని చూస్తుంటే నాకు నా కాలేజ్ డేస్ గుర్తుకొస్తున్నాయి. నేనూ మీలాగే సరదాగా ఉండేదాన్ని. కానీ చదువుకుంటుండగానే నాకు చంద్రబాబుతో పెళ్లయిపోయింది. ఆ వయసులో నాకు ఏమీ తెలియదు. అయినా నామీద నమ్మకంతో నా భర్త చంద్రబాబు హెరిటేజ్ ఎండీని చేశారు. ఛాలెంజ్‌గా తీసుకుని పనిచేశా. ఇప్పుడీ స్థితికి చేరుకున్నా. ఎవరైనా సరే, కష్టపడనిదే విజయం ఊరికే రాదు. నా హీరో చంద్రబాబు. ఆయన విజనరీ నాకు ఆదర్శం. భార్యాభర్తల్లో ఎవరైనా ఎదగాలంటే ఎవరో ఒకరు త్యాగం చేయాలి తప్పనిసరిగా. ఆయన నాకిచ్చే సమయం ఉదయం 8.30 గంటలకు. తర్వాత ఆయన తన బాధ్యతల్లో మునిగిపోతారు. ఏదైనా అవసరమై ఫోన్ చేయాలన్నా, పీఏకి చేయాల్సిందే. ఆయన ఫోన్ ఎత్తరు. నేను లోకేశ్ విషయంలో చాలా స్ట్రిక్ట్. నన్ను హిట్లర్ అని పిలిచేవాడు. తన స్నేహితులకు కూడా అలాగే చెప్పేవాడు. చంద్రబాబు రాష్ట్రంకోసం, ప్రజలకోసం పనిచేస్తుంటే సింగిల్ మదర్‌గా పెంచానేమో, లోకేశ్‌ను చాలా క్రమశిక్షణలో పెట్టేదాన్ని. నాడు, నేడు రాజకీయాల్లో ఒక తేడా ప్రధానంగా కనిపిస్తోంది. ఒకప్పుడు లీడర్‌కు అనుచరులు పూర్తి విశ్వాసంగా ఉండేవారు . నేడు ఆ విశ్వాసం, బాధ్యత తగ్గిందనిపిస్తోంది. లోకేశ్ బాబు ప్రజలకు న్యాయం చేస్తాడు. నేను హామీ ఇస్తున్నా. నేను సినిమాలు చాలా తక్కువ చూస్తా. బాలయ్య మూవీలో ఏది నచ్చిందంటే చెప్పలేను. చూసినంతలో సమరసింహారెడ్డి నచ్చిందని చెప్పవచ్చు. డైలాగ్స్ నాకు రావు. అయినా వచ్చినంత చెబుతాను. ఒకేవైపు చూడు, మరోవైపు చూడబాక అనే డైలాగ్. ఏ విషయంలోనైనా ఫోక్స్‌డ్‌గా ఉండాలి. అప్పుడు విజయం వరిస్తుంది. అదే ఈ డైలాగ్‌లో చెప్పారేమో. నేను హైలెవల్ పర్ఫెక్షనిస్టుగా ఉండాలనుకుంటా. అంటే ఏ చిన్న లోపమూ కనిపించకూడదు. ఈ క్రమంలో చాలా అలసిపోతా. ధ్యానం నా స్ట్రెస్ బస్టర్. ఉదయం, సాయంత్రం మెడిటేషన్ చేస్తా. ఇంకా మనవడున్నాడు నాకు. వాడితో టైం స్పెండ్ చేస్తే కూడా ఒత్తిడి తగ్గిపోతుంది. వాడికి అయిదు సంవత్సరాలు వచ్చేవరకు నా మాట వినేవాడు. ఇప్పుడు నేను ఏం చెప్పినా వినడంలేదు. నాతో ఫైటింగ్ ఎక్కువ. ఎందుకొచ్చిన గొడవని వాడి మాట వినడం అలవాటు చేసుకున్నా. నాకు మ్యాథ్స్ ఇష్టం లేదు. హిస్టరీ ఇష్టం. చంద్రబాబు ఎకనామిక్స్ పీజీ చేశారు. ఆ సబ్జెక్టు కూడా ఇష్టం లేదు. చాలా డ్రై సబ్జెక్టు. ఆయన ఎలా మ్యానేజ్ చేశారో. నాకు మొదట్లో కుక్స్ లేరు. నేనే వంట చేసేదాన్ని, డ్రైవింగ్ కూడా నేనే. మా ఆయనకు డబ్బులు సేవ్ చేసేదాన్ని.

# కొరియర్‌లో డెడ్‌బాడీ

## పశ్చిమగోదావరి జిల్లాలో కలకలం

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** పార్లమెంట్‌లో శీతాకాల సమావేశాలు శుక్రవారం ముగిశాయి. విపక్ష సభ్యుల ఆందోళనల నేపథ్యంలో ఉభయసభలను నిరవధికంగా వాయిదా వేశారు. అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై విపక్ష ఎంపీలు నిరసన వ్యక్తం చేస్తుండగానే స్పీకర్ ఓం బిర్లా లోక్ సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఆ సమయంలో ప్రధాని మోదీ కూడా సభలో ఉన్నారు. వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లుపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీలో 12 మంది రాజ్యసభ సభ్యులకు చోటు కల్పించాలని కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ మేఘ్‌వాల్ ప్రవేశపెట్టిన తీర్మానానికి రాజ్యసభ ఆమోదం తెలిపింది. ఆ తర్వాత అమిత్ షా వ్యాఖ్యలపై సభలో విపక్ష ఎంపీలు నిరసనకు దిగడంతో రాజ్యసభను నిరవధికంగా వాయిదా వేశారు. దాంతో పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఇవాళ్టితో ముగిసినట్లయ్యింది. శుక్రవారం ఉదయం ఉభయసభల ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్ద .. ఇండియా కూటమి ఎంపీలు నిరసన చేపట్టారు. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వారు తప్పుపట్టారు. షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్‌ను అవమానించిన షా రాజీనామా చేయాలన్నారు.

# జేపీసీకి జమిలి బిల్లు.. లోక్‌సభలో తీర్మానం ఆమోదం



**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీలకు ఎన్నికలు నిర్వహించే అంశంపై రూపొందిన జమిలి బిల్లును పార్లమెంటరీ స్థాయి సంఘానికి పంపాలని శుక్రవారం లోక్‌సభ తీర్మానం పాస్ చేసింది. సభను నిరవధికంగా వాయిదా వేయడానికి ముందు రెండు బిల్లులను జేపీసీకి పంపేందుకు తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించింది. న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అయితే రెండు రోజుల క్రితం జమిలి ఎన్నికల బిల్లుకు లోక్‌సభలో ఆమోదం దక్కిన విషయం తెలిసిందే. అయితే పార్లమెంటరీ స్థాయి సంఘంలో ఉండే సభ్యుల వివరాలను పంపించాలని రాజ్యసభను మంత్రి కోరారు. సంయుక్త పార్లమెంటరీ స్థాయి సంఘం కమిటీలో మొత్తం 39 మంది ఎంపీలు ఉంటారు. దాంట్లో 27 మంది లోక్‌సభ, 12 మంది రాజ్యసభ సభ్యులు ఉండనున్నారు. మాజీ కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్, పీపీ చౌదరీ, ప్రియాంకా గాంధీలు లోక్‌సభ నుంచి ఆ కమిటీలో ఉన్నారు. జమిలి ఎన్నికలకు సంబంధించిన రెండు బిల్లులపై జేపీసీలో చర్చిస్తారు. ఓ బిల్లు కోసం మాత్రం రాజ్యాంగ సవరణ అవసరమని నిపుణులు చెబుతున్నారు.

# మానవ తప్పిదం వల్లే కూలిన హెలీకాప్టర్

## బిపిన్ రావత్ మృతిపై రిపోర్టు



**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** త్రివిధ దళాధిపతి జనరల్ బిపిన్ రావత్ ప్రయాణిస్తున్న ఎంఐ 17 వీ5 హెలికాప్టర్ 2021 డిసెంబర్ 8వ తేదీన ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. ఆ ఘటనలో మొత్తం 12 మంది మరణించారు. బిపిన్ రావత్ భార్య మధులిక రావత్ కూడా ఆ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. తమిళనాడులోని కూనూరులో ఆ ఘటన జరిగింది. ఆ ప్రమాదం పట్ల రక్షణశాఖ స్థాయి సంఘం కమిటీ నివేదికను తయారు చేసింది. ఆ నివేదికను గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. మానవ తప్పిదం వల్ల ఎంఐ-17 హెలికాప్టర్ కూలినట్లు రిపోర్టులో వెల్లడించారు. 2017 నుంచి 2022 వరకు భారతీయ వైమానిక దళానికి చెందిన 34 ప్రమాదాలు జరిగినట్లు స్టాండింగ్ కమిటీ రిపోర్టులో పేర్కొన్నారు. ఇక 2021-2022లో జరిగిన 9 ప్రమాదాల్లో.. డిసెంబర్ 8వ తేదీన మానవ ప్రమాదం వల్ల ప్రమాదం జరిగినట్లు తెలిపారు.

# ఐసిడిఎస్ జగిత్యాల సీడీపీఓ ఆధ్వర్యంలో అంగన్వాడిలో సీమంతాలు అన్నప్రాసన అక్షరాభ్యాసం...!

**జగిత్యాలజిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** ప్రాజెక్టురాయికల్ మండల్ లోని వడ్డలింగాపూర్ అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ శ్రీమంతాలు మరియు ఏడు నెలలు నిండిన పాపకి అన్నప్రాసన మరియు అంగన్వాడి కేంద్రంలో రెండు సంవత్సరాల ఐదు నెలల పిల్లలకి అక్షరాభ్యాసం చేస్తే సీడీపీఓ మమతా మాట్లాడుతూ గర్భిణీ నుండి ఆరు సంవత్సరాల పిల్లల వరకు మరియు కిషోర్ బాలికలు మరియు వయోవృద్ధులు మరియు దివ్యాంగులు వారికి అందించే సేవలు అంగన్వాడి నుండి పొందే సేవలో ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని మరియు కాలానికి అనుగుణంగా దొరికే పండ్లు తీసుకుంటూ మరియు జాగ్రత్తలు తీసుకోవాలని సీజనల్ వారీగా వచ్చే మలేరియా డెంగ్యూ జ్వరాలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటూ శుభ్రతలు పాటించాలని ప్రతి ఒక్కరూ ఆకుకూరలు ఆకు పచ్చ రంగులో కల కాయగూరలు ఎక్కువ మోతాదులో తీసుకోవాలని మరియు అయోడిన్ ఉప్పుని వాడాలని మరియు బెల్లంతో ఉన్న ఆహార పదార్థాలు ఎక్కువ మోతాదులో తీసుకోవాలని మరియు ప్రతి ఒక్క గర్భిణీ నాలుగు హాస్పటల్ చెకప్ లు చేయించుకోవాలని మరియు రెండు సంవత్సరాల ఆరు నెలలు నిండిన ప్రతి పిల్లలని అంగన్వాడి కేంద్రంలోనే చేర్పించాలని ప్రవేట్ స్కూలుకు ధీటుగా అంగన్వాడీలోనే పిల్లలకి విద్యాబోధన అందిస్తున్నాము అని వారికి ఆటపాటలతో పిల్లల మెదడుకు భారం లేకుండా సులువుగా విద్యను అభ్యసించడం ప్రతి పిల్లలు అభివృద్ధికై అంగన్వాడీ తోడ్పడుతుందని తెలియజేసినారు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలివరీలు కావాలని ప్రభుత్వం ఇచ్చి ప్రతి ఒక సేవను అందుకోవాలని తెలియజేసినారు ఇందులో భాగంగా పాల్గొన్నవారు మెడికల్ ఆఫీసర్ కస్తూరి సతీష్ కుమార్ మరియు స్కూల్ హెడ్మాస్టర్ భాగ్యశ్రీ గురుకులం పాఠశాల కవితా. సూపర్వైజర్ పద్మావతి. అంగన్వాడీ టీచర్ గంగాజల గర్భిణీలు బాలింతలు ప్రీస్కూల్ పిల్లల తల్లులు పాల్గొనడం జరిగింది.





# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన కేఎస్ఆర్ ట్రస్ట్ ఛైర్మన్ శరత్ కుమార్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా:** పరిగి నియోజకవర్గం, కుల్కచర్ల మండలం,సాల్వీడ్ గ్రామానికి చెందిన మన్నె చిన్నయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో భాదపడుతూ హైదారాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మరణించినారు. ఈ విషయం తన అనుచరుల ద్వారా తెలుసుకొని కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి తన అనుచరులను ఇంటికి పంపించి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించి, ప్రగాఢ సానుభూతి తెలిపితేలియ జేశారు. ఈ కార్యక్రమంలో సాల్విడ్ గ్రామ మాజీ సర్పంచ్ బాలయ్య, చాపలగూడెం మాజీ సర్పంచ్ గండి. లక్ష్మణ్,కేశవులు,రమేష్, ఖాజపాశ,వెంకటయ్య,రమేష్,కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎన్‌జీ ట్యాంకర్‌ను ఢీకొట్టిన ట్రక్కు

## భారీ అగ్నిప్రమాదం



జైపూర్, డిసెంబర్ 20 (ఆర్ఎన్ఎ): రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఓ పెట్రోల్ బంక్ వద్ద ఘోర అగ్నిప్రమాదం జరిగింది. శుక్రవారం ఉదయం జైపూర్‌లోని అజ్మీర్ రోడ్డులో ఉన్న పెట్రోల్ బంక్ వద్ద ఆగి ఉన్న సీఎన్‌జీ ట్యాంకర్‌ను మరో ట్రక్ ఢీకొట్టింది. దీంతో ట్యాంకర్‌లో మంటలు చెలరేగడంతో అది ఒక్కసారిగా పేలిపోయింది. పక్కనే ఉన్న వాహనాలకు మంటలు వ్యాపించడంతో వాహనాలు కాలిపోయాయి. ఈ ప్రమాదంలో ఐదుగురు సజీవ దహనమయ్యారు. మరో మందికిపైగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. 22 ఫైర్ ఇంజిన్ల సాయంతో మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. గాయపడిన వారిని సవాయ్ మాన్‌సింగ్ హాస్పిటల్‌కు తరలించారు. వారికి ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నారు. భారీగా అగ్నికీలలు ఎగసిపడటంతో ఆకాశంలో నల్లటి పొగలు కమ్ముకున్నాయి. దీంతో పక్కనే ఉన్న రహదారిపై పెద్దసంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. కాగా, దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నది.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
10 శనివారం 21-12-2024

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### 14వ రోజు కొనసాగిన నిరవధిక దీక్ష

### జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు కళ్లకు గంతులు కట్టుకోని నిరసన



**గండిపేట్(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ ఉద్యోగాలను రెగ్యులర్ చెయ్యాలని ఏకైక లక్ష్యంతో చేపడుతున్న నిరవదిక దీక్షలో భాగంగా రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట 14వ రోజు నిరవధిక దీక్షలో భాగంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు గత రెండు దశాబ్దాలుగా అభద్రత భావంతో చాలీచాలని వేతనాలతో తమ విధులు నిర్వహిస్తున్న ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన తమకి ఎప్పుడూ అన్యాయమే ఎదురైనది ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం చేపడుతున్న ధర్నా శిబిరానికి ఏఐటీయుసీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ యాదయ్య ఉద్యోగుల దీక్షకు మద్దతుగా తెలుపుతూ వరంగల్ ధర్నా శిబిరం దగ్గర గతంలో పీసీసీ హోదాలో ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, కాంట్రాక్ట్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్య ధోరణిని ఇకనైనా ఆపి ఉద్యోగుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర సెక్రటరీ పద్మ మాట్లాడుతూ ప్రభుత్వాలు కాంట్రాక్టు ఉద్యోగులతో శ్రమ దోపిడీకి దిగుతుందని, ఇకనైనా ఈ దోపిడీని ఆపాలని, అందరూ సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చెయ్యాలని , ప్రత్యేకంగా బడుగు బలహీన వర్గాల కోసం ఏర్పాటు చేసిన కస్తూర్బా గాంధీ పాఠశాలలో పనిచేస్తున్న టీచింగ్,నాన్ టీచింగ్ ఉద్యోగులు , సమగ్ర శిక్ష పరిధిలోకి వచ్చే జిల్లా ఆఫీసు లో పని చేసే ఉద్యోగులు , మండల వనరుల కేంద్రంలో పని చేసే సిసిఓ,ఎం ఐ ఎస్, మెసెంజర్,పాఠశాల పరిధిలో పీటీఐ, ఐ ఈ ఆర్ పి ఉపాద్యాయులు, కాంప్లెక్స్ పరిధిలో సీ ఆర్పి లు అందరి న్యాయమైన డిమాండ్ లను పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయుసీ పర్వతాలు, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు అజీజ్, మహిళా అధ్యక్షురాలు శ్రీలత , ప్రధాన కార్యదర్శి సంపత్, కోశాధికారి సాయి, నవాబ్,ఆల్ వింగ్స్ సమగ్ర శిక్షా ఉద్యోగులు పాల్గొన్నారు.



### చైర్మన్, వైస్ చైర్మన్, వార్డ్ కౌన్సిలర్ ఆధ్వర్యంలో

## బూత్ కమిటీ అధ్యక్షునిగా బైకని అశోక్ యాదవ్

**క్రైమ్ మిర్రర్ ఆమనగల్లు :** ఆమనగల్ మున్సిపాలిటీలోని 11వ వార్డు వార్డులో 178వ బూత్ కమిటీ అధ్యక్షుని చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్ ,రాంపాల్ నాయక్, దుర్గయ్య , బైకని .శ్రీశైలం యాదవ్, కలిసి బైకని అశోక్ యాదవ్ ని ఎన్నుకున్నారు. అదేవిధంగా బూతు సెక్రటరీగా సముద్రాల .వెంకటేష్ యాదవ్, మీడియా కన్వీనర్ గా బంటి, బూత్ లెవెల్ ఏజెంట్ గా వినయ్, నీ ఎన్నుకున్నారు. అనంతరం వీరిని శాలువతో సత్కరించడం జరిగింది. బూత్ కమిటీ అధ్యక్షుడు నాపై నమ్మకం ఉంచి నాకు బాధ్యత అప్పుజెప్పినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్.చైర్మన్ దుర్గయ్య , వార్డ్ కౌన్సిలర్ బైకని. శ్రీశైలం యాదవ్, ఆమనగల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు శ్రీకాంత్ సింగ్, బిజెపి సీనియర్ నాయకులు జేనిగల. గిరి యాదవ్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్దెల చెరువు గ్రామంలోని మహాదేవి వైన్స్ లో చోరీ

**పిట్లం క్రైమ్ మిర్రర్ :** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం మద్దెల చెరువు



గ్రామంలోని మహాదేవి వైన్స్ లో నిన్న(గురువారం)రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు.శుక్రవారం ఉదయం వైన్స్ షాప్ షట్టర్ కొద్దిగా తెరిచి ఉండడంతో,అనుమానం వచ్చిన స్థానికులు పిట్లం పోలీసులకు సమాచారం అందించారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు చోరీ జరిగిన వివరాలను సేకరించారు.గుర్తు తెలియని వ్యక్తులు షట్టర్ తాళం పగలకొట్టి,లోపలికి ప్రవేశించి క్యాష్ కౌంటర్ లో రెండువేల రూపాయలను,రెండు బ్లెండర్ ప్రైడ్ ఫుల్ బాటిల్లను,సీసీటీవీ ఫుటేజ్ యొక్క డివిఆర్ ను గుర్తుతెలియని వ్యక్తులు తీసుకెళ్లారని,పిట్లం ఏఎస్ఐ లింబాద్రి తెలిపారు.వైన్స్ లో సేల్స్ మేనేజర్ గా పని చేస్తున్న గొడుగు నాగనాథ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఏఎస్ఐ తెలిపారు.

### ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన దళిత సంఘాల నాయకులు

### అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమీషా క్షమాపణ చెప్పాలి

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** భారత పార్లమెంటులో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పైన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్రంలో మాలమహానాడు అధ్యక్షులు బి.వెంకటేష్ చౌడాపూర్ మండల అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు పరిగి అశోక్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టి అంబేద్కర్ విగ్రహానికి పలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాల లబ్ధి కోసం అంబేద్కర్ను వాడుకుంటూ ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలని, క్షమాపణ చెప్పకపోతే రాబోయే రోజుల్లో అంబేద్కర్ వారసులం బిజెపికి తగిన బుద్ధి చెప్పవలసి వస్తుందని వారు హెచ్చరించారు.ఈ విషయంపై అన్ని రాజకీయ పార్టీలు ఖండించి అంబేద్కర్ గురించి ఎవరు తప్పుగా మాట్లాడిన సహించేది లేదని హెచ్చరించారు.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా మాపణ చెప్పకపోతే దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చౌడపూర్ గ్రామ అంబేద్కర్ సంఘము అధ్యక్షులు ప్రభు.గంగ్యానాయక్,లక్ష్మన్, డి.జంగయ్య,పి.భరత్,ఇబ్రహీం,జంగీర్,బాలు,నాసిమ్, ఎండి అగ్బర్ తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు అండగా సీఎం సహాయ నిధి...!

### బాధితులకు సీఎం సహాయక నిధి చెక్కుల పంపిణీ...!

### రోగుల్లో భరోసా నింపుతున్న సీఎం సహాయనిధి...!

### చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ భీం భరత్..!




**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** సీఎం సహాయ నిధి పేదలకు అండగా నిలుస్తుందని చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ భీం భరత్ అన్నారు.బుధవారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం చించల్ పేట్,ఎల్లకొండ,ఆర్కతల,పులుమామిడి, కడిచర్ల గ్రామాలకు సంబందించిన 4,22వేల 500 రూపాయల సీఎం సహాయక నిధి చెక్కులను చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జి భీమ్ భరత్ లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల సంక్షేమం,ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు.ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు.వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి గణపురం ప్రసాద్,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే బర్తరఫ్ చేయాలి



పరిగి నియోజకవర్గంలోని ప్రజా సంఘాల డిమాండ్

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన అవమానకరమైన వ్యాఖ్యలపై ఆయన పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని ప్రభుత్వం నుంచి బర్తరప్ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం,సిఐటియు,జివిఎస్ ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తూ పరిగి పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటయ్య,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య, జివిఎస్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానపరిచిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను వెంటనే భర్తరఫ్ చేయాలని, కేంద్ర హోం మంత్రి పదవి నుంచి తొలగించాలని వారి డిమాండ్ చేశారు.అహంకార పూరితమైన తిరస్కార స్వరంతో నిండు పార్లమెంటులో అమిత్ షా మాట్లాడుతూ,భారతదేశ లౌకిక ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పైన చూపిన అగౌరవాన్ని,అపహాస్యం చేయడానికి ప్రయత్నించారని విమర్శించారు.ఈ అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని,దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ వ్యాఖ్యలు కేవలం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని,సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన ఎస్సీ ఎస్టీ బీసీ వ్యక్తులకు జరిగిన అవమానమన్నారు.భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారన్నారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ హిందూత్వ శక్తులచే నిరంతరం దాడికి గురవుతున్న భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన నిశ్చయాత్మక చర్యల నిబంధనల పరిరక్షణ కోసం పోరాడటానికి లక్షలాది మందిని ప్రేరేపించారని చెప్పారు.భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని రుద్దేందుకు ఈ శక్తులు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయని అన్నారు.అమిత్ షా బిజెపి పార్టీ వారి ఆలోచనలు కులతత్వంతో ఉన్నాయని,రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదని ఇది మరోసారి రుజువయిందని వారు అన్నారు. ఎన్నికల సమయంలోనే కాకుండా ఆర్ఎస్ఎస్/బిజెపి తరచుగా వ్యక్తం చేసే అసహనం,భారతదేశంలో సామాజిక న్యాయం,సమానత్వం కోసం డాక్టర్ అంబేద్కర్ పోరాడి నడిపిన ఉద్యమాలు ఆదర్శాల పట్ల వారి లోతైన ద్వేషాన్ని వెల్లడిస్తుందని,బిజెపి ఆర్ఎస్ఎస్ బండి సంస్థలు లౌకిక భారతదేశంలో ఇలాంటి నాటకాలు చెల్లవని,ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం అమిత్ షా పై చర్యలు తీసుకోకపోతే ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎచ్.సత్యయ్య, రఘురామ్,సీఎచ్ సత్యయ్య, శేఖర్,మొగులయ్య రాంచేందర్,రాజేందర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిగి నియోజకవర్గాన్ని నూతన రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలి

### వికారాబాద్ జిల్లా టీజేఏసీ చైర్మన్,ముకుంద నాగేశ్వర్ ముదిరాజ్



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** తెలంగాణ ప్రభుత్వము పరిపాలన సౌలభ్యం కొరకు నూతన రెవెన్యూ డివిజన్లు, మండలాలు, గ్రామపంచాయతీలు,ఏర్పాటు చేస్తున్న తరుణంలో పరిగి నియోజకవర్గాన్ని నూతన రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని వికారాబాద్ జిల్లా టీజేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిగి నియోజకవర్గంలో మండలాల ఏర్పాటుకు అవకాశం ఉన్న కంకల్, దిర్సంపల్లి- దాదాపూర్,వెన్నచెడ్ మరికల్ నూతన మండలాలను ఏర్పాటు చేయాల్సిందిగా అలాగే నూతన గ్రామపంచాయతీలుగా ఏర్పాటుకు అవకాశం ఉన్న పరిగి మండలంలోని బాబాపూర్ ఇంకా అవకాశం ఉన్న గ్రామాలను నూతన గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.గత ప్రభుత్వ హయాంలో నూతన రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేయు సందర్భంలో పరిగి నియోజకవర్గాన్ని నూతన రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని కోరడమే కాకుండా పరిగిలో రిలే నిరాహార దీక్షలు కూడా నిర్వహించడం జరిగిందని వారు గుర్తు చేశారు.కానీ గత ప్రభుత్వము పరిగి నియోజకవర్గాన్ని నూతన రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయడంలో విఫలమైందని, ఇప్పుడైనా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నూతన రెవిన్యూ డివిజన్లను ఏర్పాటు చేస్తున్న సందర్భంలో పరిపాలనా సౌలభ్యం కొరకు పరిగి నియోజకవర్గాన్ని కూడా అనువైన మండలాలతో కలిపి నూతన రెవిన్యూ డివిజన్ ను ఏర్పాటు చేయాలని వారు అన్నారు.అదేవిధంగా నూతన మండలాల ఏర్పాటులో భాగంగా నూతన మండలాలుగా ఏర్పాటుకు అవకాశం ఉన్న దోమ మండలంలోని దిర్సంపల్లి-దాదాపూర్, పూడూరు మండలంలో కంకల్, చౌడపూర్ మండలంలోని మరికల్,గండీడ్ మండలంలోని వెన్నచెడ్ లను అనువైన గ్రామాలతో కలిపి నూతన మండలాలుగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా నూతన గ్రామపంచాయతీల ఏర్పాటులో భాగంగా పరిగి నియోజకవర్గంలో అనువైన చోట నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయాలని ముఖ్యంగా పరిగి మండలంలోని బాబాపూర్ గ్రామాన్ని నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని,వికారాబాద్ జిల్లాలో అవకాశం,అవసరం ఉన్న చోట నూతన మండలాలను, గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.